జాతీయ తెలుగు దినపత్రిక
# ప్రజాజ్యోతి
ప్రతి అక్షరం ప్రజల కోసం
## స్టేట్ రౌండప్
STATE ROUNDUP
ఆదివారం | 27 | జూలై | 2025 | పేజీలు: 10

## ప్రభుత్వ సారాయి దుకాణం చిత్రం పోస్టర్‌ను విడుదల చేసిన మాజీ మంత్రి సబితా ఇంద్రారెడ్డి

2





### మందకృష్ణ పోరాటంతోనే వర్గీకరణ
# సాధ్యమైంది



### ఎస్సీ,ఎస్టీ,బిసి మైనార్టీల అభివృద్ధికై ఆయన కృషి మరువలేనిది
### కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి

**తిరుమలగిరి జూలై 26 (ప్రజా జ్యోతి):** గత 30సంవత్సరాల క్రితం ఈ తెలుగు నేల మీద దళితుల హక్కుల సాధనకై ఉదయించిన ఉద్యమానికి మందకృష్ణ ముక్తకంఠంతో ముందుండి పోరాడారని ఆయన నేతృత్వంలో దళితుల వర్గీకరణ సాధనకై అలుపెరుగని పోరాటం చేసిన నాయకుడు అని కేంద్ర మంత్రి జీ కిషన్ రెడ్డి అన్నారు. శనివారం బోయినపల్లిలోని మల్లారెడ్డి గార్డెన్ లో మిత్రమండలి నాయకులు మాధవరం కాంతారావు ఆధ్వర్యంలో బడుగు బలహీన వర్గాల కోసం ..మిగతా 2లో

## శంషాబాద్‌లో నూతన పెట్రోల్ పంపు ప్రారంభం

### ప్రారంభించిన ప్రభుత్వ చీఫ్ విప్ పట్నం మహేందర్ రెడ్డి, మాజీ మంత్రి సబితా రెడ్డి, ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్



**రాజేంద్రనగర్, జూలై 26 (ప్రజా జ్యోతి):** డిసిసిబి డైరెక్టర్, మల్కారం సహకార సంఘం చైర్మన్ బుర్కుంట సతీష్ రంగారెడ్డి జిల్లా శంషాబాద్ లో నూతనంగా ఏర్పాటు చేసిన శ్రీలక్ష్మి ఫాస్ట్ ఫ్యూయల్ పెట్రోల్ పంపును శనివారం ప్రభుత్వ చీఫ్ విప్ పట్నం మహేందర్ రెడ్డి, మాజీ మంత్రి మహేశ్వరం ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డి, రాజేంద్రనగర్ ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్ ప్రారంభించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ప్రజలకు నమ్మకం కలిగేలా ..మిగతా 2లో



## ఎడతెరిపిలేని వర్షాలకు ప్రజలు అప్రమత్తంగా ఉండాలి

### రంగారెడ్డి జిల్లా కలెక్టర్ సి.నారాయణరెడ్డి

**మహేశ్వరం, జులై 26,(ప్రజా జ్యోతి):** రాష్ట్రవ్యాప్తంగా ఎడతెరిపి లేకుండా వర్షాలు కురుస్తున్నందున ప్రజలందరూ అప్రమత్తంగా ఉండాలని రంగారెడ్డి జిల్లా కలెక్టర్ సి.నారాయణ రెడ్డి సూచించారు. ఇంకా 48 గంటలు వర్షాలు ఉన్నట్లు ..మిగతా 2లో

## ఈ నెల 29న తాండూరుకు రానున్న డిప్యూటీ సీఎం

### స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్, మంత్రి శ్రీధర్ బాబులు

### పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపన

### రూ 200 కోట్లతో ఇంటిగ్రేటెడ్ పాఠశాల నిర్మాణానికి శంకుస్థాపన



**తాండూరు జులై26 ప్రజా జ్యోతి:** తెలంగాణ రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క, అసెంబ్లీ స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్, మంత్రి శ్రీధర్ బాబులు ఈ నెల 29న తాండూరుకు రానున్నారని ఎమ్మెల్యే కార్యాలయం ద్వారా శనివారం ఒక ప్రకటనలో వెల్లడించారు. తాండూరు ఎమ్మెల్యే మనోహర్ రెడ్డి ఆధ్వర్యంలో తాండూర్ నియోజకవర్గంలోని యాలాల మండలం జుంటుపల్లి రామస్వామి ఆలయంలో ప్రత్యేక పూజా కార్యక్రమాలు ..మిగతా 2లో

## శంషాబాద్‌లో నూతన పెట్రోల్ పంపు ప్రారంభం



**మొదటి పేజీ తరువాయి...**

వ్యాపారం చేసినప్పుడే వ్యాపారం అభివృద్ధి చెందుతుందన్నారు. శంషాబాద్ లో పెట్రోల్ పంపు అందుబాటులో లేకపోవడం వల్ల ప్రజలు, వాహనదారులు ఎంతో ఇబ్బంది పడ్డారని ఇప్పుడు పెట్రోల్ పంపు అందుబాటులోకి రావడం సంతోషించదగిన విషయమన్నారు.

ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ రాజేంద్రనగర్ నియోజకవర్గం ఇంచార్జ్ కార్తీక్ రెడ్డి, బండ్లగూడ జాగిర్ మున్సిపల్ కార్పొరేషన్ మాజీ మేయర్ బుర్ర మహేందర్ గౌడ్, మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ దూడల వెంకటేష్ గౌడ్, శంషాబాద్ మున్సిపల్ మాజీ వైస్ చైర్మన్ బండి గోపాల్ యాదవ్, శంషాబాద్ మండలం మాజీ జెడ్పిటిసి నీరటి తన్వీరాజ్, నాయకులు చంద్రారెడ్డి, సురేష్ గౌడ్, జాంగిర్ ఖాన్, చెక్కల ఎల్లయ్య, చక్రధర్ రెడ్డి, శ్రీనివాస్ గౌడ్, శ్రీకాంత్ గౌడ్, సిద్దులు, నీళ్ల శ్రీధర్ గౌడ్, మోహన్ రావు,బుర్కుంట మహేష్, జగన్ గౌడ్, మహేందర్ ముదిరాజ్, కోటేశ్వర్ గౌడ్, జురికి రమేష్,గుంటి చరణ్ తదితరులు పాల్గొన్నారు.

## ఎడతెరిపిలేని వర్షాలకు ప్రజలు అప్రమత్తంగా ఉండాలి

**మొదటి పేజీ తరువాయి...**

వాతావరణ శాఖ తెలిపినట్లు అయన శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఎక్కడైనా వరదలు సంభవించినప్పుడు ప్రజలకు సహాయ, సహకారాలు అందించడానికి కలెక్టరేట్‌లో టోల్ ఫ్రీ నెంబర్ ఏర్పాటు చేయడం జరిగింది అన్నారు. అత్యవసర పరిస్థితుల్లో, బాధితులు సహాయం కోసం ఈ టోల్ ఫ్రీ నంబర్: 040-23237416 కు కాల్ చేయవచ్చని, వెంటనే జిల్లా యంత్రాంగం స్పందించి సహాయం అందిస్తుందని కలెక్టర్ ప్రకటనలో వివరించారు. అత్యవసర పరిస్థితుల్లో సహాయం కోసం ఏర్పాటు చేసిన టోల్ ఫ్రీ నెంబర్ 24 గంటలు పనిచేస్తుందని ఆయన అన్నారు.

## ఈ నెల 29న తాండూరుకు రానున్న డిప్యూటీ సీఎం



**మొదటి పేజీ తరువాయి...**

చేసిన అనంతరం అభివృద్ధి కార్యక్రమాల్లో పాల్గొంటారని తెలిపారు. ఆలయం ఆవరణలో దాదాపు రూ.20 కోట్ల నిధులతో చేపట్టే అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేస్తారు. అనంతరం నియోజకవర్గంలో ఆరు విద్యుత్ సబ్ స్టేషన్లు, రూ.200 కోట్ల నిధులతో ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూల్ నిర్మాణానికి శంకుస్థాపన చేస్తారు. తర్వాత తాండూరు పట్టణ శివారులో గల జిపిఆర్ గార్డెన్లో తాండూరు, పెద్దేముల్ మండలాలతోపాటు మున్సిపాలిటీకి సంబంధించిన లబ్ధిదారులకు నూతనంగా మంజూరు అయినా రేషన్ కార్డుల పంపిణీ కార్యక్రమం చేస్తారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ ప్రజాప్రతినిధులు, కాంగ్రెస్ నాయకులు, లబ్దిదారులు, తదితరులు పాల్గొని విజయవంతం చేయాలని శనివారం ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయం ద్వారా వెల్లడించారు.

# మందకృష్ణ పోరాటంతోనే వర్గీకరణ సాధ్యమైంది

**మొదటి పేజీ తరువాయి...**

అలుపెరుగని పోరాటాలు చేసిన మహాయోధుడు మందకృష్ణ మాదిగ పద్మశ్రీ అవార్డు అందుకున్న సందర్భంగా ఆయనను గజమాలతో సత్కరించి,అలాయ్ బలై కార్యక్రమానికి కేంద్ర మంత్రి ముఖ్యఅతిథిగా హాజరయ్యారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతు ఆయన స్ఫూర్తిగా కన్నడ,మరాఠీ,ఉత్తరప్రదేశ్,తమిళ ప్రాంతాలలో ఇలా అనేక ప్రాంతాలకు తన ఉద్యమం విస్తరించిందని,ఒక ఊరిలో ప్రారంభమైన ఉద్యమం తెలుగు నేలంతా పాకి ఉద్యమ ఫలాలను సాధించందన్నారు. 15సంవత్సరాలపాటు తాను ఎమ్మెల్యే గా ఉన్న సమయంలో సమావేశాల్లో ఎస్సీ వర్గీకరణ గురించి అనేకసార్లు అడిగానని,జీరో అవర్‌లో ను ఈ అంశాన్ని ప్రజల దృష్టికి తీసుకువచ్చామని అన్నారు.దివ్యాంగుల సమస్యలపై ఉద్యమం,గుండె జబ్బులు కలిగిన వారి సమస్యల పరిష్కారానికి చేసిన ఉద్యమంలో తాను కూడా భాగస్వామిగా



ఉన్నానని,ఈ పోరాటంలో తనపై తీవ్రమైన ఒత్తిడి ఉండేదని,ఈ సమస్య పరిష్కారం కోసం అనేక నిద్రలేని రాత్రులు గడిపానని,సమస్య పరిష్కారం కాకపోతే రాజకీయాల నుంచి తప్పుకుంటానని చెప్పానని గుర్తు చేసారు.దేశానికి సంబంధించిన ఈ సమస్య పరిష్కారానికి,సుప్రీంకోర్టు వరకు తీసుకెళ్లేలా ప్రయత్నించామని,కేంద్ర కేబినెట్ మీటింగ్‌లో చర్చించేవరకు,ప్రధానమంత్రి తో ప్రత్యేక సమావేశం నిర్వహించి ఈ సమస్య పరిష్కారమయ్యేలా చర్చించామని,న్యాయవాదులతో చర్చించి,సుప్రీంకోర్టులో కేంద్ర ప్రభుత్వ వైఖరి చెప్పే ప్రయత్నం చేశామని అన్నారు.చివరకు మందకృష్ణ నేతృత్వంలో ఎమ్మార్పీఎస్,దండోరా కార్యకర్తల అలుపెరుగని పోరాటాలు,అనేక మంది ప్రాణత్యాగం చేసిన ఫలితంగా వర్గీకరణ సాధ్యమైందని సంతోషం వ్యక్తం చేసారు.ఈ కార్యక్రమంలో ఎంపి ఈటెల రాజేందర్, కంటోన్మెంట్ బోర్డు సభ్యురాలు భానుక నర్మద,ఎమ్మార్పీఎస్,ఎంఎస్పి ఇంచార్జి ఇటిక శ్రీకిషన్,అజీత్ తదితరులు పాల్గొన్నారు



## ప్రభుత్వ సారాయి దుకాణం చిత్రం పోస్టర్‌ను విడుదల చేసిన మాజీ మంత్రి సబితా ఇంద్రారెడ్డి

**మహేశ్వరం, జులై 26,(ప్రజా జ్యోతి):** కామేష్ రెడ్డి ఆధ్వర్యంలో ఎస్విఎస్ ప్రొడక్షన్, శ్రీనిధి సినిమాస్ బ్యానర్స్ పై కామేష్ రెడ్డి సోదరుడు ఆర్ విక్రమ్ రెడ్డి హీరోగా నటించిన చిత్రం ప్రభుత్వ సారాయి దుకాణం ఈ చిత్రం పోస్టర్ ను సబితా ఇంద్రారెడ్డి రెడ్డి చేతుల మీదుగా రిలీజ్ చేయడం జరిగింది.ఈ చిత్ర దర్శకుడు నరసింహ నంది గతంలో నేషనల్ అవార్డు నంది అవార్డు పొందిన 1940లో ఒక గ్రామం, కమలతో నా ప్రయాణం చిత్రాలకు





దర్శకత్వం వహించారు.సబితా ఇంద్రారెడ్డి రెడ్డి మాట్లాడుతూ ప్రభుత్వ సారాయి దుకాణం సినిమా మంచి సక్సెస్ అవ్వాలని దర్శకుడు నరసింహ నంది ఇలా ఎన్నో మంచి చిత్రాలు తీయాలని , హీరో ఆర్ విక్రమ్ రెడ్డి కి ఈ చిత్రం మంచి పేరు తీసుకురావాలని ఎన్నో అవకాశాలు పొందాలని ఈ సినిమా ద్వారా హీరోయిన్ గాపరిచయం అవుతున్న శ్రీలు కి మంచి భవిష్యత్తు ఉండాలని, నిర్మాతలు దైవ నరేష్ గోడ, పరిగి స్రవంతి మల్లిక్ కి ఈ సినిమా సక్సెస్ అయ్యి ఇలాంటి ఎన్నో సినిమాలు నిర్మించాలని దీవించారు. ఇంకా ఈ కార్యక్రమంలో నటుడు పృథ్వీరాజ్, డిఓపి మురళీమోహన్ రెడ్డి, ప్రొడక్షన్ మేనేజర్ బాలు నాయక్, పీఆర్వో విశ్వనాథ్ తన్నీరు పాల్గొన్నారు.

## టీనేజర్లలో జీవనశైలి మహమ్మారిగా మారుతున్న

# కళ్ళు పొడిబారడం ( డ్రై ఐ)

**డాక్టర్ సి. జగదీష్ రెడ్డి, ప్రిస్టిన్ ఐ హాస్పిటల్స్**

**డిజిటల్ ఐ స్ట్రెయిన్ సంక్షోభాన్ని ఎదుర్కొనే ఉద్దేశంతో ప్రిస్టిన్ ఐ హాస్పిటల్స్**





**శేరిలింగంపల్లి,జూలై 26 (ప్రజాజ్యోతి):** కళ్ళు పొడిబారడం సమస్య (డ్రై ఐ) ఇకపై వయస్సు సంబంధిత సమస్య కాదుఇది ఇప్పుడు స్క్రీన్(కంప్యూటర్, మొబైల్ లాంటి స్క్రీన్స్ ) వినియోగదారులలో విస్తృతంగా వ్యాపించిందని కార్నియా,క్యాటరాక్ట్ రిఫ్రాక్టివ్ సర్జన్ ప్రిస్టిన్ ఐ హాస్పిటల్స్ వ్యవస్థాపకుడు డాక్టర్ సి. జగదీష్ రెడ్డి హెచ్చరించారు.అధిక స్క్రీన్ సమయం మరియు కంటి ఆరోగ్యంపై దాని ప్రభావంపై పెరుగుతున్న ఆందోళనతో, ప్రిస్టిన్ ఐ హాస్పిటల్స్ త్వరలో నగరంలో మొట్టమొదటి అంకితమైన సెంటర్ ఆఫ్ ఎక్సలెన్స్ ఫర్ డ్రై ఐని ప్రారంభించనుంది, ఇది డాక్టర్ రెడ్డి జీవనశైలి మహమ్మారి అని పిలిచే దానినిపరిష్కరించడానికి రూపొందించబడిన అత్యాధునిక సౌకర్యం. ఈ కేంద్రాన్ని జూలై 30న తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి జయేష్ రంజన్ అధికారికంగా ప్రారంభిస్తారు. మాదాపూర్‌లోని ప్రిస్టైన్ హాస్పిటల్స్‌లో శనివారం జరిగిన విలేకరుల సమావేశంలో డాక్టర్ రెడ్డి మాట్లాడుతూ.. ఈ విషయాలు వెల్లడిం చారు.డా.రెడ్డి వెల్లడించిన వివరాల ప్రకారం 70% ఐటి నిపుణులు 40% పట్టణ టీనేజర్లు డ్రై ఐ లక్షణాలను అనుభవిస్తున్నారు. ప్రతి ముగ్గురిలో ఒకరు మోస్తరు నుండి తీవ్రమైన డ్రై ఐతో బాధపడుతున్నారు.రోజుకు 4 గంటలకుపైగా స్క్రీన్‌ను ఉపయోగించే టీనేజర్లు ద్విగుణితంగా పొడి కంటి సమస్య కు గురయ్యే అవకాశం ఉంది పని, వినోదం,విద్య,సంబంధాలు అన్నీ స్క్రీన్‌లపైనే నడుస్తున్నాయి.మనం తక్కువగా కాను రెప్పలు కొట్టకుండా ఉంటూ ఎక్కువగా తదేకంగా స్క్రీన్ వైపు చూస్తూ మనకు మనమే తీరని హానిని కలిగించుకుంటున్నాము.అలాగే ఆ సమస్య పట్ల చూసీచూడనట్టుగా ఉంటూ నిర్లక్ష ధోరణి వహిస్తున్నాము.ఆ సమస్య ను మరింత ఝటిలం చేస్తూ జీవిస్తున్నాం అని ఆయన అన్నారు.ఇది ఇక కేవలం ఆరోగ్య సమస్య కాదు ఇది ఆధునిక జీవనశైలికి సంబంధించింది. టెకీలు, స్క్రీనేజర్లు ఒక్కసారి ఆలోచించాలి స్క్రీన్ టైమ్ గురించి కాదు, స్క్రీన్ మైండ్‌ఫుల్నెస్ గురించి,అని డా.రెడ్డి స్పష్టం చేశారు. ఈ కేంద్రం ఒక ప్రారంభం మాత్రమే. కంటి ఆరోగ్యంపై సమగ్ర అవగాహన కల్పించడమే మా లక్ష్యం అని ఆయన తెలిపారు

## నాగారంలో నేషనల్ లెవెల్ టీం పర్యటన.

**ఉపాధిహామీ పనులు తీరు మరియు రికార్డుల పరిశీలన,**

**కేంద్ర ప్రభుత్వం అందిస్తున్న పథకాలపై ఆరా.**





**ధారూర్ జులై 26(ప్రజా జ్యోతి)** మండల పరిధిలోని నాగారం గ్రామంలో నేషనల్ లెవెల్ మానిటరింగ్ టీం సభ్యులు శనివారం పర్యటించారు. మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం పనులపై ఆరా తీశారు,వివిధ రకాల రికార్డులను పరిశీలించి డ్వాక్రా గ్రూపులలో మహిళా గ్రూప్ సభ్యులు తీసుకున్న రుణాలపై ఆరా తీస్తూ ఆర్థికంగా మహిళా మణులు ఎదుగుదలకుఉపయోగకరంగా ఉండే విధంగా వినియోగించుకోవాలని సూచించారు.నర్సరీలో ఉన్న మొక్కలను ఇంటింటికి ఉచితంగా పంపిణీ చేయాలని వాటిని సంరక్షించి వృక్షాలను పెంచాలని ప్రజలకు విన్నవించారు.ప్రధానమంత్రి గ్రామీణ సడక్ యోజన కింద మంజూరైన సిసి రోడ్లను పరిశీలించారు.పింఛన్ దారులు ఉపాధి హామీ కూలీలతో మాట్లాడుతూ క్రమ తప్పకుండా పనులు జరిగే విధంగా వివరించారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధికారులు శ్రీనివాస్ ఎంపీడీవో నరసింహులు ఎంపీవో షఫీ ఉల్లా ఖాన్ గ్రామపంచాయతీ కృష్ణ గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

## రోడ్లపై నీళ్లు నిలవకుండా తక్షణమే చర్యలు చేపట్టాలి

**హైదర్‌నగర్ డివిజన్ కార్పొరేటర్ నార్నె శ్రీనివాస రావు**





**కూకట్ పల్లి, జులై 26 (ప్రజా జ్యోతి) :** అత్యధికంగా వర్షాలు పడుతున్న నేపథ్యంలో రోడ్లపై నీళ్లు నిలవకుండా తక్షణమే చర్యలు చేపట్టి ప్రజలకు ఇబ్బందులు కలగకుండా చూడాలని హైదర్ నగర్ డివిజన్ కార్పొరేటర్ నార్నె శ్రీనివాస రావు సంబంధిత అధికారులకు సూచించారు. శేర్లింగంపల్లి నియోజకవర్గం హైదర్ నగర్ డివిజన్ పరిధిలోని నిజాంపేట్ రోడ్ హైటెన్షన్ లైన్, లేక్ వ్యూ కాలనీ మెయిన్ రోడ్ వద్ద జిహెచ్ఎంసి ఇంజనీరింగ్, డిజాస్టర్ రెస్పాన్స్ అండ్ యాసెట్స్ ప్రొటెక్షన్ ఏజెన్సీ (హైడ్రా)తో కలిసి, ఎడతెరిపి లేకుండా కురుస్తున్న భారీ వర్షాలకు రోడ్డు పై నీరును మోటార్ సాయంతో క్లియర్ చేస్తున్న పనులను హైదర్ నగర్ డివిజన్ కార్పొరేటర్ నార్నె శ్రీనివాస రావు శనివారం పరిశీలించారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ నర్నే శ్రీనివాసరావు మాట్లాడుతూ హైదరాబాద్ డిజాస్టర్ రెస్పాన్స్ అండ్ యాసెట్స్ ప్రొటెక్షన్ ఏజెన్సీ (హైడ్రా) వర్షాకాలంలో రోడ్లపై నీరు నిల్వకుండా చూసేందుకు చర్యలు ప్రారంభించిన సందర్భంగా త్వరితగతిన నీళ్ళను మళ్ళించి, ప్రజలకు, ట్రాఫిక్ కు అంతరాయం లేకుండా చూడాలని చెప్పడం జరిగింది అని, అలానే ప్రజలకు ఇబ్బంది కలగకుండా రోడ్ల, డ్రైనేజీ వ్యవస్థను సరిచేయడం వంటి పనులను వేగవంతం చేయాలని సూచించారు. హైదర్ నగర్ డివిజన్ లో రోడ్ల నిర్వహణ, గుంతల భర్తీ వంటి పనులను ప్రజలకు, ట్రాఫిక్ అంతరాయం లేకుండా చూడాలని అన్నారు. ఈ కార్యక్రమంలో జిహెచ్ఎంసి ఇంజనీరింగ్ వర్క్ ఇన్స్పెక్టర్ మహదేవ్, హైడ్రా టీం సూపర్వైజర్ గురు, డివిజన్ నాయకులు, కాలనీ వాసులు తదితరులు పాల్గొన్నారు.

## మండలంలో ఎడ తెరపులేని వర్షాలకు పంట పొలాల్లో చేరిన వర్షం నీరు.





**ధారూర్ జులై 26(ప్రజా జ్యోతి)** మూడు నాలుగు రోజుల నుండి ధారూర్ మండలంలో ఎడతెరపు లేకుండా వర్షాలు కురుస్తున్నాయి.కురుస్తున్న వర్షాలకు పంట పోలాల్లో నీరు చేరింది.లోతట్టు ప్రాంత పోలాలు నీటిలో మునగడంతో పాటు పంటలు ఎర్రబారు తున్నాయి.మండలంలోని 34 రెవెన్యూ గ్రామాలల్లో రైతులు పత్తి,కంది పంటలను 80శాతం వరకు అధికంగా సాగుచేశారు.మరి కొంత మంది రైతులు అరటి,చెరుకు, మినుము,పెసర,పసుపుతో పాటు ఇతర పంటలు సాగుచేశారు.ముఖ్యంగా మూడు రోజుల నుండి కురుస్తున్న వర్షాలు గడ్డ,ఎత్తు భూములతో పాటు చెరుకు పంటలకు ఎంతో లాభం ఉందని పలు గ్రామాల రైతులు అంటున్నారు.పంటలకు వర్షాలు సక్రమంగా కురిసిన పంటలకు వేసేందుకు యూరియ ఎరువులు సరిపోను దొరకటం లేదని, మార్కెట్లో అధిక ధరలకు విక్రయాలు చేసిన అక్కడ కూడ అందుబాటుల్లో లేవని పలు గ్రామాల రైతులు అంటున్నారు. వర్షాలు తగ్గె వరకు యూరియ అందుబాటులో ఉంచాలని ప్రజలు కోరుతున్నారు.పత్తి, కంది పంటలకు ఎకరాకు రెండు బస్తాలు ఎరువులు అందుబాటుల్లో ఉంచాలని తప్పకుండ అవసరం ఉంటుందని రైతులు కోరుతున్నారు.దానికి తోడు వర్షాలకు ఎర్ర బారిన పంటలకు ఏ మందులు పిచికారి చేయాలి అన్న దానిపై కూడ రైతులు అవగాహణ చేయాలని కోరుతున్నారు.

## దివంగత నేత మాగంటి చేసిన అభివృద్ధిని ప్రజలకు వివరించాలి

**కూకట్ పల్లి ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు**



**కూకట్ పల్లి, జులై 26 (ప్రజా జ్యోతి) :**కూకట్ పల్లి నియోజకవర్గం పరిధిలోని శేషాద్రి నగర్ లోని క్యాంప్ కార్యాలయంలో ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు శనివారం ఎర్రగడ్డ డివిజన్ కు చెందిన బి ఆర్ ఎస్ పార్టీ నాయకులు, కార్యకర్తలతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ప్రధానంగా జూబ్లీహిల్స్ ఎమ్మెల్యే దివంగత మాగంటి గోపీనాథ్ మరణంతో ఆ నియోజకవర్గంలో రాబోయే రోజుల్లో జరిగే ఉప ఎన్నికల్లో ఎర్రగడ్డ డివిజన్ నుంచి భారీ మెజారిటీ బి ఆర్ ఎస్ పార్టీ తెరపున ఇచ్చే విధంగా కృషి చేయాలని, అలాగే ఆనాటి ముఖ్యమంత్రి కేసీఆర్ నాయకత్వంలో దివంగత ఎమ్మెల్యే మాగంటి గోపీనాథ్ సారధ్యంలో జరిగిన అభివృద్ధిని ఇంటింటికి వివరించి ప్రజలకు తెలిసేలా చేయాలని, కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చి చేసిందేమీ లేదని ఆనాడు కేసీఆర్ ప్రభుత్వంలో జరిగిన అభివృద్ధి కార్యక్రమాలే తప్ప ఒక్క అడుగు కూడా ముందుకు పడలేదని దీన్ని ప్రజలకు వివరించే బాధ్యత నాయకులు, కార్యకర్తలు తీసుకుని ముందుకు వెళ్లాలని దిశా నిర్దేశం చేశారు.

# లైసెన్సుడ్ సర్వేయర్ల పరీక్షకు పూర్తిస్థాయి ఏర్పాట్లు చేయాలి

**జిల్లా అదనపు కలెక్టర్ లింగ్యా నాయక్**



**వికారాబాద్ ప్రతినిధి, జూలై 26(ప్రజా జ్యోతి):** గ్రామ పరిపాలన అధికారి, లైసెన్సుడ్ సర్వేయర్ల పరీక్ష నిర్వహణకు పూర్తిస్థాయిలో ఏర్పాటు చేయాలని జిల్లా అదనపు కలెక్టర్ లింగ్యా నాయక్ అధికారులకు సూచించారు. శనివారం వికారాబాద్ పట్టణ కేంద్రంలోని జిల్లా పరిషత్ బాలుర ఉన్నత పాఠశాలలో ఆదివారం 27న గ్రామ పరిపాలన అధికారి, లైసెన్సుడ్ సర్వేయర్ల పరీక్ష నిర్వహించే కేంద్రాన్ని అధికారులతో కలిసి అదనపు కలెక్టర్ సందర్శించారు. పరీక్షకు హాజరయ్యే అభ్యర్థులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా ఉండాలని ఆయన అధికారులకు సూచించారు. పరీక్ష కేంద్ర సందర్శనలో ఆర్డీవో వాసుచంద్ర, సర్వే అండ్ ల్యాండ్ రికార్డ్స్ ఏడి రామిరెడ్డి, డిఎండబ్ల్యుఓ రాజేశ్వరి, తహసిల్దార్ లక్ష్మీనారాయణ, హెచ్ సెక్షన్ సూపరింటెండెంట్ నేమత్ అలీ లు ఉన్నారు.

# పోలీస్ స్టేషన్ ను తనిఖీ చేసిన పరిగి డీఎస్పీ శ్రీనివాస్



**దౌల్తాబాద్ జులై, 26(ప్రజాజ్యోతి):** దౌల్తాబాద్ మండలంలోని స్థానిక పోలీస్ స్టేషన్ లో తనిఖీల్లో భాగంగా పరిగి సబ్ డివిజనల్ ఆఫీసర్ యన్. శ్రీనివాసు దౌల్తాబాద్ పోలీస్ స్టేషన్ ను తనిఖీ చేశారు. ఇందులో భాగంగా పోలీస్ స్టేషన్లో ఉండేటటువంటి రికార్డులను మరియు నమోదు కాబడినటువంటి నేరాలకు సంబంధించిన కేసుల గురించి తనిఖీ చేశారు. అదేవిధంగా స్థానిక సంస్థల ఎన్నికల ఉన్నందువలన పోలీస్ స్టేషన్లో ఉండేటటువంటి సిబ్బందికి వారి వారి గ్రామాలలో వీపీఓలుగా ఉండే వారిని ఎప్పటికప్పుడు సమాచారాన్ని తెలుసుకోవాలని మరియు సిసి కెమెరాల గురించి అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమం లో డి ఎస్ పి యన్.శ్రీనివాసు కొడంగల్ సర్కిల్ ఇన్స్పెక్టర్ ఎన్ శ్రీధర్ రెడ్డి, దౌల్తాబాద్ ఎస్సై బి రాజ్ కుమార్ మరియు సిబ్బంది పాల్గొన్నారు.

# కుత్బుల్లాపూర్ బీజేపీ నాయకుడు రావుల శేషగిరి కుమారుడి వివాహానికి ఆహ్వాన పత్రిక అందజేసిన అరుణ



**కుత్బుల్లాపూర్ జూలై 26 (ప్రజా జ్యోతి)**కుత్బుల్లాపూర్ నియోజకవర్గం రావుల శేషగిరి బిజెపి నాయకులు గాజులరామారం కార్పొరేటర్ రావుల శేషగిరి దంపతులకు తన కుమారుడు అభిలాష్ పెళ్లికి ఆహ్వాన పత్రిక అందజేసిన ఉషోదయ కాలనీ పేస్ 2 వాస్తవ్యులు అరుణ

## భూగర్భ డ్రైనేజీ పనులు ప్రారంభించిన

# బోర్డు సభ్యురాలు



**తిరుమలగిరి జూలై 26 (ప్రజా జ్యోతి)** సికింద్రాబాద్ కంటోన్మెంట్ బోర్డు 8వ వార్డు బొల్లారంలోని ఆదర్శ నగర్ లో12.5 లక్షల కంటోన్మెంట్ బోర్డు నిధులతో శనివారం భూగర్భ డ్రైనేజ్ నిర్మాణ పనులను కంటోన్మెంట్ బోర్డు నామినేటెడ్ సభ్యురాలు బానుక నర్మద ప్రారంబి ంచారు.ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతు అదర్శనగర్ లో డ్రైనేజీ నిర్మాణ పనులు ప్రారంభించడం ఎంతో సంతోషాన్ని కలిగించిందని అన్నారు.ఈ ప్రాంతంలో సుమారు 300కుటుం బాలు నివసిస్తున్నాయని,వీరిలో అధికంగా కంటోన్మెంట్ కర్మచారులే ఉండటం గమనార్హం అని అన్నారు.గత15సంవత్సరాలుగా ఈ ప్రాంతంలో మౌలిక సదుపాయాల విషయంలో తీవ్ర నిర్లక్ష్యానికి లోనైందని,అభివృద్ధి చర్యలు చేపట్టకుండా అనేక సమస్యలను ఎదుర్కొంటు ప్రజలు జీవించాల్సి వచ్చిందని అన్నారు.తాను గతంలో బస్తీ పర్యటన చేసిన సందర్భంగా చాలామంది ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను తన దృష్టికి తీసుకువచ్చారని,వారి సమస్యలు పరిగణలోకి తీసుకుని,సంబంధిత అధికారులతో చర్చించి అత్యవసరంగా డ్రైనేజీ పనులను ప్రారంభించాలనే నిర్ణయం తీసుకున్నామని తెలిపారు.త్వరలోనే రహదారుల అభివృద్ధి పనులు కూడా ప్రారంభ మవుతాయి అని అదేవిదంగా రక్షణ శాఖకు వెళ్ళాల్సిన 303 కోట్ల రూపాయల నిధులను కంటోన్మెంట్ బోర్డు అభివృద్ధి కోరకు తీసుకురావడానికి ఎనలేని కృషి ఛేసిన స్థానిక పార్లమెంట్ సభ్యులు ఈటెల రాజేందర్ కు స్థానిక ప్రజలంతా అండగా ఉండాలని కోరారు.

కమ్యూనిటీ హాల్ నిర్మాణం కోసం ప్రయత్నాలు చేస్తున్నామని, అవసరమైతే కంటోన్మెంట్ నిధులు,లేక ఎంపి నిధుల సహాయంతో నిర్మాణం పూర్తి చేసి అందరికీ అందుబాటులోకి తీసుకురావడం కోసం తాను శాయశక్తులా కృషి చేస్తానని హామీ ఇచ్చారు.

ఈ కార్యక్రమంలో 8వ వార్డు అధ్యక్షులు ప్రవీణ్,నాయకులు ఎంఎస్ కిరణ్,జెవి నర్సింగ్ రావు,ధనుంజయ్ చారి,ప్రవీణ్ యాదవ్,వినోద్, ధనరాజ్ బస్తీ వాసులు తదితరులు పాల్గొన్నారు.

# ఎడతెరిపి లేకుండా కురుస్తున్న వర్షాలకు ప్రజలు అప్రమత్తంగా ఉండాలి

**బాలానగర్ సీఐ నర్సింహా రాజు**



**బాలానగర్, జులై 26 (ప్రజా జ్యోతి) :**రాష్ట్రవ్యాప్తంగా ఎడతెరిపి లేకుండా వర్షాలు కురుస్తున్నందున ప్రజలందరూ అప్రమత్తంగా ఉండాలని బాలానగర్ సీఐ నర్సింహా రాజు సూచించారు. ఇంకా 48 గంటలు వర్షాలు ఉన్నట్లు వాతావరణ శాఖ తెలిపినట్లు అయన శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. ఎక్కడైనా వరదలు సంభవించినప్పుడు ప్రజలకు సహాయ, సహకారాలు అందించడానికి బాలానగర్ పోలీస్ అందుబాటులో ఉంటారని పేర్కొన్నారు. ప్రజలు అత్యవసరమైతే తప్ప బయటకు రావద్దని, కరెంట్ పోల్స్, మాన్ హెూల్స్ విషయంలో అప్రమత్తంగా ఉండాలని సీఐ సూచించారు.

పౌరులు అత్యవసర పరిస్థితుల్లో సహాయం కోసం బాలానగర్ పిఎస్ నంబర్: 8712663209 కు కాల్ చేయవచ్చని, వెంటనే పోలీస్ యంత్రాంగం స్పందించి సహాయం అందిస్తుందని సీఐ నర్సింహా రాజు అన్నారు. అంతేకాక సెక్టార్ %×% ఎస్ఐ వినోద్ - 8712554136, సెక్టార్ 2 హాజీ మియా - 8712663384, సెక్టార్ 3%డ%4 సరితా పటేల్ రెడ్డి - 8712663201, హైడ్రా కంట్రోల్ రూమ్ 040-29555500, 8712663209, 9000113667 ఐసీసీసీ కంట్రోల్ రూమ్ 8712674000 నెంబర్ లకు అత్యవసర పరిస్థితుల్లో సహాయం కోసం సంప్రదించవచ్చని, బాలానగర్ పిఎస్ నందు ఏర్పాటు చేసిన నెంబర్ 24 గంటలు పనిచేస్తుందని, ఈ నేపథ్యంలో ప్రజలందరూ అప్రమత్తంగా ఉండాలని సీఐ నర్సింహా రాజు మరోసారి విజ్ఞప్తి చేశారు.

# టీసీసీ ఆధ్వర్యంలో కార్గిల్ విజయోత్సవ ర్యాలీ

**ముఖ్య అతిథిగా పాల్గొన్న ఛత్రినాక ఏసిపి సిహెచ్.చంద్రశేఖర్**




**హైదరాబాద్, జూలై 26 (ప్రజా జ్యోతి) :** కార్గిల్ యుద్ధంలో పాకిస్తాన్ దురాక్రమాలను తిప్పి కొట్టిన భారత సైనికుల శౌర్య పరాక్రమాలు వెలకట్టలేనివని ఛత్రినాక ఏసిపి సిహెచ్.చంద్రశేఖర్ అన్నారు. శనివారం తెలంగాణ సిటిజన్స్ కౌన్సిల్(టీసీసీ) రాష్ట్ర శాఖ ఆధ్వర్యంలో ఛత్రినాకలోని శ్రీ సరస్వతి విద్యా మందిర్ హై స్కూల్లో కార్గిల్ విజయ్ దివస్, ఆపరేషన్ సింధూర్ పురస్కరించుకుని ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ముఖ్య అతిథిగా విచ్చేసి ఛత్రినాక ఇన్ స్పెక్టర్ వరప్రసాద్ శర్మ, ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ హైదరాబాద్ నగర కన్వీనర్ కోటి ధర్మతేజ లతో కలసి ప్రసంగించారు. అమెరికా పర్యటనలో ఉన్న టీసీసీ రాష్ట్ర అధ్యక్షులు డా.రాజనారాయణ ముదిరాజ్ ఒక సందేశం పంపుతూ కార్గిల్ విజయ్ దివస్ భారతీయ పౌరులలో దేశభక్తిని, జాతీయ స్ఫూర్తిని పెంపొందించడానికి ఒక అవకాశం గా నిలుస్తుందని అన్నారు. సరస్వతి విద్యా మందిర్ హై స్కూల్ ప్రిన్సిపాల్ ఎన్.మల్లేష్, తెలంగాణ సిటిజన్ కౌన్సిల్ రాష్ట్ర కో-ఆర్డినేటర్ జి.వేణుగోపాల్, ఆరెకటిక సంఘం రాష్ట్ర నాయకులు బి.సూర్య, సీఎం గన్షామ్ స్కూల్ ఉపాధ్యాయులు చంద్రశేఖర్, పాల్గొని ప్రసంగించారు.

## వర్షాకాలం దృష్ట్యా మున్సిపల్ అధికారులు

# అప్రమత్తంగా ఉండాలి

**రోడ్లపై మీరు నిలవకుండా డ్రైనేజీలు శు భ్రంగా ఉండేలా చూసుకోవాలి**

**అంటు వ్యాధులు ప్రభలే అవకాశం ఉన్నందున ఎప్పటికప్పుడు సానిటరీ చేయాలి**

**నార్సింగ్ మున్సిపల్ కమిషనర్ కృష్ణమోహన్ రెడ్డి**

**నార్సింగి మున్సిపల్ కార్యాలయంలో డిజాస్టర్ మేనేజ్మెంట్ కమిటీ సమావేశం**





**రాజేంద్రనగర్, జూలై 26 (ప్రజా జ్యోతి)** వర్షాకాలం దృష్ట్యా మున్సిపల్ అధికారులు అప్రమత్తంగా ఉండాలని నార్సింగి మున్సిపల్ కమిషనర్ కృష్ణమోహన్ రెడ్డి ఆదేశించారు శనివారం నార్సింగ్ మున్సిపల్ కమిషనర్ కృష్ణ మోహన్ రెడ్డి అధ్యక్షతన మున్సిపల్ కార్యాలయంలో డిజాస్టర్ మేనేజ్మెంట్ కమిటీ సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో పలు హంశాలపై కమిషనర్ కృష్ణమోహన్ రెడ్డి అధికారులకు సూచనలు చేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ వర్షాకాలం దృష్ట్యా రోడ్లపై నీరు నిలవకుండా డ్రైనేజీలు పూర్తిగా శుభ్రంగా ఉండేలా ఎప్పట కప్పుడు చర్యలు తీసుకోవాలని సంబంధిత అధికారులకు ఆదేశించడం జరిగిందన్నారు. ఓపెన్ నాలాల వల్ల జరిగే ప్రమాదాలను నివారించేందుకు ఎప్పటికప్పుడు పరిశుభ్రత నిర్వహించాలని సూచిం చారు వంగిపోయిన విద్యుత్ స్తంభాలు చెట్ల కొమ్మలు కరెంటు తీగలపై పడకుండా వేలాడుతున్న తీగలను పర్యవేక్షించాలని ఎలక్ట్రిసిటీ శాఖ వారితో చర్చించడం జరిగిందన్నారు. వర్షాకాలం కావడంతో డెంగ్యూ మలేరియా వంటి సీజనల్ వ్యాధుల నివారణకై మెడికల్ అధికారులతో చర్చించడం జరిగిందని ఎప్పటికప్పుడు మున్సిపాలిటీ పరిధిలో శానిటైజన్ చేయడం జరుగుతుందన్నారు. హైదరాబాద్ వాటర్ సప్లై అండ్ శివరాజ్ బోర్డ్ అధికారులతో కలిసి మంజీరా వాటర్ ట్యాంకుల శుభ్రత పై ప్రత్యేక దృష్టి పెట్టడం జరిగిందని అన్నారు.

ఈ కార్యక్రమంలో ఇరిగేషన్ శాఖ డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ రమాదేవి, ట్రాఫిక్ సిఐ నిరంజన్ రెడ్డి, హెచ్ఎండబ్ల్యు ఎస్బి మేనేజర్ రామకృష్ణారెడ్డి, ఎలక్ట్రిసిటీ ఏఈ మణికంఠ, మెడికల్ ఆఫీసర్ డాక్టర్ సత్యరత్న, మున్సిపాలిటీ డిప్యూటీ ఈఈ నరేష్ కుమార్, ఎఈ శ్రీనివాస్, పట్టణ ప్రణాళిక అధికారి మణి హారిక మున్సిపల్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## ఎస్ టి మార్టిన్ స్కూల్ పదవ తరగతి విద్యార్థిని హన్సిక ఆత్మహత్య





**శేరిలింగంపల్లి,జూలై 26 (ప్రజాజ్యోతి):** శేరిలింగంపల్లి నియోజకవర్గం పరిధిలోని హఫీజ్ పేట్ డివిజన్ జనప్రియనగర్ 5వ ఫేస్ డి బ్లాక్ లో బీజయ నాయక్ కుమార్తె హన్సిక అనే విద్యార్థిని ఎస్ టి.మార్టిన్ స్కూల్ లో పదో తరగతి చదువుతుంది.ఇట్టి వల్ల స్కూల్ యాజమాన్యం వత్తిడి వల్ల హన్సిక అనే విద్యార్థిని ఆత్మహత్య చేసుకొని చనిపోవడం జరిగింది.వెంటనే స్థానికులు బీజేపీ రాష్ట్ర ఓబీసీ మోర్చా కార్యవర్గ సభ్యులు మహేష్ యాదవ్ కి తెలుపగా స్కూల్ యాజమాన్యంతో మాట్లాడి 7లక్షల నష్టపరిహారాన్ని వారి తల్లిదండ్రులకు ఇప్పించడం జరిగింది.ఈ కార్యక్రమంలో జిల్లా కౌన్సిల్ మెంబర్ బాబు రెడ్డి,మాజీ కౌన్సిలర్ రమణయ్య,డివిజన్ ప్రధాన కార్యదర్శి రాజు ముదిరాజు,సీనియర్ నాయకులు సురేష్ కురుమ,శ్రీనివాస్ యాదవ్, సాయి రెడ్డి,అధిక సంఖ్యలో ఉత్కల్ సేవాసమితి సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## పారిశుద్ధ్య కార్మికుల సేవలు వెలకట్టలేనివి

**బిఆర్ఎస్ పార్టీ విప్, ఎమ్మెల్యే కెపి.వివేకానంద్**



**కుత్బుల్లాపూర్ జూలై 26 (ప్రజా జ్యోతి)**పేట్ బషీరాబాద్ లోని ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో కుత్బుల్లాపూర్ సర్కిల్ లో పనిచేసే పారిశుద్ధ్య కార్మికులకు బిఆర్ఎస్ పార్టీ విప్, ఎమ్మెల్యే కెపి.వివేకానంద్ వ్యక్తిగత రక్షణ పరికరాల కిట్ (పీపీఈ కిట్లను) పంపిణీ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.... పారిశుద్ధ్య కార్మికుల సేవ, శ్రమ వెలకట్టలేనిదని అన్నారు. పరిసరాల పరిశు భ్రతతో ప్రజలంతా ఆరోగ్యంగా ఉండేలా చూస్తూ, కరోనా వంటి విపత్కర సమయంలో కూడా తమ సేవలు అందించిన పారిశుద్ధ్య కార్మికుల ఆరోగ్యం కూడా ఎంతో కీలకమని, వారు ఆరోగ్యంగా ఉన్నప్పుడే ప్రజలంతా ఆరోగ్యంగా ఉంటారన్నారు. పారిశుద్ధ్య కార్మికులు తమ వ్యక్తిగత రక్షణ కోసం ఈ కిట్లను వినియోగించుకొని జాగ్రత్తగా ఉండాలన్నారు. ఈ కార్యక్రమంలో కుత్బుల్లాపూర్ సర్కిల్ ఉప కమిషనర్ నరసింహ, ఏఎంహెచ్ఓ కవిత, ఎస్ఎఫ్ఏ లు, పారిశుద్ధ్య సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## ముగిసిన రుక్మిణి భాయ్ స్పోర్ట్స్ అకాడమీ క్రీడా పోటీ




**విజేతలకు బహుమతులను అందజేస్తున్న ముఖ్య అతిథులు**



**సికింద్రాబాద్/కంటోన్మెంట్ జులై.26.(ప్రజా జ్యోతి ).**విద్యార్థులను క్రీడలలో ప్రోత్సహించడానికి క్రీడాకారులలో ఉన్న క్రీడా ప్రతిభను వెలికి తీయాలనే సంకల్పంతో రుక్మిణి బాయ్ స్పోర్ట్స్ అకాడమీ ఆధ్వర్యంలో మూడు రోజులపాటు నిర్వహిస్తున్న టేబుల్ టెన్నిస్ క్యారం బోర్డ్ చెస్, వాలీబాల్ క్రీడా పోటీలు శనివారం విజయ వంతముగా ముగిసాయి.ఈ ముగింపు వేడుకలకు సికింద్రాబాద్ పబ్లిక్ స్కూల్ కరస్పాండెంట్ పి. జ్యోతి మధుసూదన్ రావు, అకాడమిక్ డైరెక్టర్, ఎమ్.ఎమ్. అగస్టీన్ , ప్రిన్సిపాల్ సుజాత లు, టేబుల్ టెన్నిస్ ఆసోసి యేషన్ మాజీ వైఎస్ ప్రసిడెంట్ లక్ష్మీకాంత్ లు ముఖ్య తిథులుగా ఫల్గుణి విజేతలకు ట్రోఫీలు, పతకాలు, ప్రశ ంసా పత్రాలు , నగదు బహుమతులను అంద జేశారు. ఈ నేపథ్యం లో యువతను ప్రోత్సహించేలా రుక్మిణి బాయ్ స్పోర్ట్స్ అకాడమీ నిర్వహిస్తున్న క్రీడాపోటీలతో యువత, విద్యార్థులు , వివిధ పాటశాలల వ్యాయమ ఉపాధ్యాయులు హర్షం వ్యక్తం చేసారు. ఉత్సాహంగా పోటీల్లో పాల్గొని విద్యార్థులు తమ క్రీడా ప్రతిభ చాటుకుంటున్నారు. ఈ క్రీడలలో క్యారం బోర్డు బాలికల విభాగం లో కాల్ పబ్లిక్ స్కూల్ క్రీడాకారిణి ఎం. సహస్ర, బాలుర విభాగంలో ఢిల్లీ పబ్లిక్ స్కూల్ క్రీడాకారుడు జయ్ తరఫ్ దార్ లు ఛాంపియన్ లు గ నిలువగా టేబుల్ టెన్నిస్ డబుల్స్ బాలికల విభాగం లో టైమ్స్ స్కూల్ జట్టు సభ్యులు అద్ది టోరే, వన్నిక చల్కాపుర్కార్ , బాలుర విభాగం డబుల్స్ లో లిటిల్ ఫ్లవర్ స్కూల్ జట్టు సభ్యులు అర్జున్ , సుహాన్ రత్నం , విజేతలుగా నిలవగా , వాలి బాల్ క్రీడలో సికింద్రాబాద్ , మహబూబ్ జూనియర్ కాలేజీ జట్లు ఛాంపియాన్లుగా నిలిచారు , ఈ సందర్భంగా విజేతలు సంబురాలు జరుపుకోవడం తో ఈ ప్రాంతం లో క్రీడా పండుగ వాతావరణం నెలకొన్నది . కార్యక్రమం లో వివిధ పాటశాలల విద్యార్థులు కోచ్ లు , అంపైర్లు , అసోసియేషన్ సభ్యులు తదితరులు పాల్గున్నారు

## శోభ కిరాణా జెనెరల్ స్టోర్ ను ప్రారంభించిన మాజీ డిప్యూటీ మేయర్



**కుత్బుల్లాపూర్ జూలై 26(ప్రజా జ్యోతి)** నిజాంపేట్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని 7వ డివిజన్ ఎన్టీఆర్ నగర్ లో నూతనంగా ఏర్పాటు చేసిన శోభ కిరాణా జెనెరల్ స్టోర్ ను ప్రారంభించిన నిజాంపేట్ మున్సిపల్ కార్పొరేషన్ మాజీ డిప్యూటీ మేయర్ ధనరాజ్ యాదవ్ అనంతరం మాజీ డిప్యూటీ మేయర్ ను మరియు నాయకులను సన్మానించి నిర్వాహకులు ఈ కార్యక్రమంలో నాయకులు మంజునాథ్,191 ఎన్టీఆర్ నగర్ కాలనీ ప్రెసిడెంట్ రాజేష్, వైస్ ప్రెసిడెంట్ పవన్, జనరల్ సెక్రటరీ పగడాల శ్రీనివాస్ రెడ్డి, కోశాధికారి కె.వి మోహన్,మాజీ ప్రెసిడెంట్ కృష్ణ, కాలనీ వాసులు పూర్ణ,మల్లారెడ్డి, తిరుపతి,ప్రదీప్,మాధవ్ రావు, జితేందర్, రామ్ పర్వేష్, రవీందర్ రెడ్డి, సంపత్, బాలాజీ, రామ్, ఓం ప్రకాష్, బేతపూడి రాజు, మల్లేష్, రామ చారీ, కొండా బాబు,చారీ, స్వామి, బాల కోటయ్య, యజమానులు శోభ,ఉపేందర్,పవన్ కాలనీ వాసులు, తదితరులు

## విద్యార్థులకు లయన్స్ క్లబ్ చేయూత

### కొండ విజయ్ కుమార్




శేరిలింగంపల్లి,జూలై 26 (ప్రజాజ్యోతి): విద్యార్థులు విద్యా పట్ల ప్రత్యేక శ్రద్ధతో ముందుకు సాగాలని లయన్స్ క్లబ్ ఆఫ్ హెూప్ వ్యవస్థాపక అధ్యక్షుడు కొండ విజయ్ కుమార్ పేర్కొన్నారు. శనివారం చందా నగర హుడా కాలనీలో బీటెక్ విద్యార్థిని మనీషా తో పాటు 4 విద్యార్థులకు క్లబ్ సభ్యులు రూ 75,000 వేల రూపాయలు అందచేయడం జరిగింది. ఈ సందర్భంగా కొండ విజయ్ మాట్లాడుతూ.. తమ క్లబ్ ద్వారా విద్యలో రాణిస్తున్న విద్యార్థులకు చేయూత అందచేస్తున్నట్లు ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో లయన్స్ సభ్యులు బర్క మల్లేష్, బసిరెడ్డి మధుసూదన్ రెడ్డి, చుక్కపల్లి సాంబశివ రావు, గాలి కృష్ణ, రెడ్డి ప్రవీణ్ రెడ్డి, సింగ దాసరి రాజశేఖర్ తో పాటు తల్లితండ్రులుతదితరులు పాల్గొన్నారు.

## ఆక్స్ ఫర్డ్ గ్రామర్ స్కూల్లో కార్గిల్ విజయ్ దివస్ వేడుకలు

### 8.5 అడుగుల స్మారక చిహ్నంతో అమర వీర జవాన్లకు ఘన నివాళి



హైదరాబాద్, జూలై 26 (ప్రజా జ్యోతి) : కార్గిల్ అమర వీరుల త్యాగాలను మర్చిపోవద్దని, ఇవి భావి భారత పౌరులైన విద్యార్థులలో ప్రేరణ తేవాలని హిమాయత్ నగర్ లోని ఆక్స్ ఫర్డ్ గ్రామర్ స్కూల్ డైరెక్టర్ మణికొండ ప్రార్థన ఆకాంక్షించారు. శనివారం స్కూల్ ఆవరణలో 1999 కార్గిల్ యుద్ధంలో భారత సైనికుల విజయానికి గుర్తుగా కార్గిల్ విజయ్ దివస్ ను ఘనంగా నిర్వహించారు. 533 మంది అమర వీర జవాన్ల పేర్లతో 8.5 అడుగుల అమరవీరుల స్మారక చిహ్నం ప్రధానాకర్షణగా నిలిచింది. అమరవీరుల స్మారక చిహ్నానికి డైరెక్టర్ ప్రార్థన పూలమాలలు వేసి ఘనంగా నివాళు లర్పించారు. అనంతరం విద్యార్థులు భారత సైన్యం, నావికాదళం, వైమానిక దళం యొక్క ర్యాంకులు, చిహ్నాలను ప్రదర్శించారు. కరెస్పాండెంట్ కట్ట ప్రభాకర్ రావు, డీన్ రామానుజుల, ప్రిన్సిపల్స్ రేఖరావు, ఫాతిమా ఖాజిమ్, కళ్యాణ్, బండారు యోగితా, సాబేరా ఫాతిమా, ఇతర 8 పాఠశాలల నుండి విద్యార్థులు, తల్లిదండ్రులు పాల్గొన్నారు.

## మాజీ జెడ్పిటిసి జయమ్మకు జన్మదిన శుభాకాంక్షలు



చేవెళ్ల జూలై 26(ప్రజా జ్యోతి): చేవెళ్ల నియోజకవర్గం నవాబ్ పేట్ మండలం మాజీ జెడ్పిటీసి కాలె జయమ్మకు న్యాయవాది బేగరి రామకృష్ణ జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. శనివారం చించల్ పేట్ లోని వారి నివాసంలో మర్యాదపూర్వకంగా కలిసి చేవెళ్ల ఎమ్మెల్యే కాలె యాదయ్య జయమ్మ దంపతుల ఫోటో ఫ్రేమ్ బహుకరించారు. గత 20ఏండ్లుగా ప్రజలకు సేవలందిస్తున్న యాదయ్య జయమ్మ దంపతులు నిండు నూరేళ్లు ఆయురారోగ్యాలతో ఆనందంగా ఉండాలని భవిష్యత్తులో మరింత ప్రజాసేవ చేయాలని వారు ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో కాలే రవికాంత్, నరేందర్ తదితరులు పాల్గొన్నారు.

### అసెంబ్లీ ఎన్నికల ముందు నాతో సహా నా అసిస్టెంట్ నెంబర్ మా పార్టీ నాయకుల నెంబర్లు సైతం ట్యాపింగ్ చేసిన

# బిఆర్ఎస్ ప్రభుత్వం

### ఉదయం రెండు గంటలు తప్ప ప్రజలకు అందుబాటులో ఉండని కూకట్ పల్లి ఎమ్మెల్యే

### ఎన్నికల ముందు 90% అభివృద్ధి చేశాను అని చెప్పిన ఎమ్మెల్యే ఇప్పుడు పనులే కావటం లేదంటూ డ్రామాలు

### హౌసింగ్ బోర్డును ఏర్పాటు చేసిందే కాంగ్రెస్ ప్రభుత్వం

### ఆ భూముల పరిరక్షణకు ప్రస్తుత ప్రభుత్వం రక్షణ చర్యలు చేపట్టింది

### పేద ప్రజల సంక్షేమం అభివృద్ధి లక్ష్యంగా కాంగ్రెస్ ప్రభుత్వం పని చేస్తుంది

### చెరువులు, కుంటలు ఆక్రమించి అమ్ముకొని సొమ్ము చేసుకున్న ఎమ్మెల్యే అనుచరులు

### కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన నెలలోనే నియోజకవర్గ అభివృద్ధికి పది కోట్ల రూపాయలు మంజూరు చేసింది

### టిపిసిసి ఉపాధ్యక్షుడు, కూకట్ పల్లి కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ బండి రమేష్



కూకట్ పల్లి, జులై 26 (ప్రజా జ్యోతి) : కాంగ్రెస్ ప్రభుత్వం ఎప్పటికీ పెద ప్రజల సంక్షేమ అభివృద్ధి కోసమే పనిచేస్తుందని టిపిసి ఉపాధ్యక్షుడు, కూకట్ పల్లి కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ బండి రమేష్ పేర్కొన్నారు. మూడుసార్లు ఎమ్మెల్యే అని చెప్పుకునే కృష్ణారావు రోజుకు రెండు గంటలకు మించి ప్రజలకు అందుబాటులో ఉండ డని పేరుపొందిన ఎమ్మెల్యే కాంగ్రెస్ ప్రభుత్వాన్ని విమర్శించడం హాస్యాస్పదంగా ఉందన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వ ఆయాంలో అభివృద్ధి జరగడం లేదని హౌసింగ్ బోర్డ్ భూములను అమ్ముకుంటు న్నారని కృష్ణారావు చేసిన వ్యాఖ్యలపై బండి రమేష్ శనివారం మూసాపేట్ లోని హేమ దుర్గాభవాని పార్టీ కార్యాలయంలో మీడియా సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రేవంత్ రెడ్డి ఆధ్వర్యంలోని కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజారంజక పాలన చేస్తోందని ఎన్నికల సందర్భంగా ఇచ్చిన హామీలతో పాటు మరెన్నో అభివృద్ధి కార్యక్రమాలను చేపడుతో%శీ%దన్నారు. మహిళలకు ఉచిత బస్సు సౌకర్యం కల్పించడం ద్వారా 200 కోట్ల మంది మహిళామణులు ప్రయాణం చేశారన్నారు. రూ 500 కే గ్యాస్, 25 యూనిట్ల వరకు ఉచిత కరెంటు, కళ్యాణ లక్ష్మి, షాదీ ముబారక్, మహిళా సాధికారత దిశగా ఎన్నో కార్యక్రమాలను కాంగ్రెస్ ప్రభుత్వం చేపట్టిందన్నారు. వరి వేస్తే ఒరేయ్ అన్న నాటి బిఆర్ఎస్ ప్రభుత్వం రైతులకు తీరని ద్రోహం చేసిందన్నారు. రైతు క్షేమంగా ఉంటే దేశం సుభిక్షంగా ఉంటుందంటూ కాంగ్రెస్ ప్రభుత్వం రూ.23 వేల కోట్ల రుణమాఫీ చేసిందని, రైతు భరోసా కింద రూ.9,000 కోట్ల రూపాయలు ఆర్థిక సహాయం అందించింది అన్నారు. ఇక కుకట్ పల్లి నియోజకవర్గం విషయానికి వస్తే ఎమ్మెల్యే కృష్ణారావు సాంకేతికంగా గెలిచినా నైతికంగా ఓడిపోయాడని, అతని గెలుపును తాను అంగీకరించడం లేదని రమేష్ పేర్కొన్నారు. కృష్ణారావు కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలో అభివృద్ధి జరగడం లేదంటూ నానాయాగి చేసే కృష్ణారావు ఎమ్మెల్యేగా గత 11 ఏళ్లుగా నియోజకవర్గానికి ఏం చేశాడంటూ రమేష్ ప్రశ్నించారు. ప్రత్యర్థి వర్గాల ఫోన్లు ట్యాప్ చేయించడం, అధికారులను బెదిరించడం, ప్రశ్నించిన వారి మీద కేసులు పెట్టడం, బెదిరించడం తప్ప అతను నియోజ కవర్గానికి చేసింది ఏమీ లేదని రమేష్ ధ్వజమెత్తారు. ఫోన్ ట్యాప్ అయిన వారి పేర్లను ఆయన మీడియాకు వెల్లడించారు. రోజుకు రెండు గంటలు మించి ప్రజలకు అందుబాటులో ఉండని ఎమ్మెల్యే ప్రభుత్వంపై తరచూ పనికిరాని, పసలేని విమర్శలు చేయడం ఆయన దిగజారుడు తనానికి నిదర్శనం అన్నారు. అసలు హౌసింగ్ బోర్డ్ ను ఏర్పాటు చేసింది కాంగ్రెస్ ప్రభుత్వం అని, హౌసింగ్ బోర్డ్ స్థలాలను కాపాడేందుకు ప్రభుత్వం పలు రక్షణ చర్యలు తీసుకుంటుంది అన్నారు. బిఆర్ఎస్ హయంలోనే హౌసింగ్ బోర్డ్ స్థలాలను, ప్రభుత్వ స్థలాలను, చెరువులు, కుంటలు ఆక్రమించి నాయకులు, కార్యకర్తలు దోచుకుతి న్నారని తీవ్రస్థాయిలో ధ్వజమెత్తారు. రోడ్లు కబ్జా చేసి డబ్బాలు వేయించి వారి నుంచి డబ్బులు వసూలు చేసేది నీ అనుచరులే అని విమర్శించారు. చెరువుల సుందరీకరణ పేరుతో బిఆర్ఎస్ నాయకులు దోచుకోవడానికి దారి చూపారన్నారు. నియోజకవర్గంలోని చెరువులు కబ్జా అయితే వాటిని రక్షించేందుకు హైడ్రా తీసుకువస్తే దానిమీద విష%శీ% చిమ్ముతున్నారని పేర్కొన్నారు. డబల్ బెడ్రూంలో కోసం 31 వేలు అప్లికేషన్లు వస్తే 900 మందికి మాత్రమే ఇచ్చారని కైతలాపూర్ లో నిర్మించిన ఇళ్లు ఇప్పటికీ లబ్ధిదారులకు ఇవ్వకుండా అలాగే ఉన్నాయన్నారు. గత 15 ఏళ్లలో పేదలకు ఒక్క రేషన్ కార్డు సైతం ఇవ్వలేదని తమ ప్రభుత్వం 28,000 మందికి త్వరలో రేషన్ కార్డు ఇవ్వడం ఉన్నట్లు ప్రకటించారు. దేశంలోనే మొట్టమొదటిగా రేవంత్ రెడ్డి ఆయంలోని కాంగ్రెస్ ప్రభుత్వం తెలంగాణ రాష్ట్రంలో సన్న బియ్యం పంపిణీ చేస్తుందన్నారు. తమ ప్రభుత్వం వచ్చిన నెలలోనే నియోజకవర్గ అభివృద్ధికి రూ. 10 కోట్లు కేటాయించడంతోపాటు మరెన్నో నిధులను మున్సిపాలిటీకి జిహెచ్ఎంసికి ఇవ్వడం జరిగిందన్నారు. పదేళ్ల బిఆర్ఎస్ ప్రభుత్వం లో అభివృద్ధి ఏం జరగలేదని హౌసింగ్ బోర్డ్ లో ఇంకా ఎల్ఐజీ ఇళ్లు రిజిస్టర్ కాలేదని ట్రాఫిక్ సమస్య అలాగే ఉందని, అయితే అభివృద్ధి 90% పూర్తి అయిందని 26 కులాలను బీసీల్లో కలుపుతామని ఎన్నికల ముందు పెద్ద డ్రామా ఆడాడనీ రమేష్ విమర్శించారు. మూసాపేట వై జంక్షన్, జేఎన్టీయూ చౌరస్తా వద్ద ట్రాఫిక్ సమస్య పరిష్కారానికి కూకట్ పల్లి లో పీజీ కాలేజీ ఏర్పాటుకు, హౌసింగ్ బోర్డ్ లో 100 పడకల ఆసుపత్రి నిర్మాణానికి, ఎస్సీ వర్గీకరణకు, బీసీలకు 42% రిజర్వేషన్లకు రేవంత్ రెడ్డి ప్రభుత్వం కృత నిశ్చయంతో ఉందన్నారు. సమావేశంలో ఏ, బి బ్లాక్ అద్యక్షులు నాగిరెడ్డి, తూము వేణు, మున్సిపల్ మాజీ వైస్ చైర్మన్ లక్ష్మయ్య తదితరులు పాల్గొన్నారు.

## పాడి కౌశిక్ రెడ్డి "ఖబర్దార్"

### సీఎంపై అనుచిత వ్యాఖ్యలు చేస్తే బట్టలు ఊడదీసి కొడతాం

### టీపీసీసీ రాష్ట్ర లీగల్ సెల్ వైస్ చైర్మన్ యాదిరెడ్డి

### కౌశిక్ రెడ్డి పై చర్యలు తీసుకోవాలని పిఎస్ లో ఫిర్యాదు




చేవెళ్ల జూలై 26(ప్రజా జ్యోతి):పాడి కౌశిక్ రెడ్డి ఖబర్దార్! సీఎం రేవంత్ రెడ్డి పై అనుచిత వ్యాఖ్యలు చేస్తే బట్టలూడదీసి కొడతాం అని టీపీసీసీ రాష్ట్ర లీగల్ సెల్ వైస్ చైర్మన్ యాదిరెడ్డి హెచ్చరించారు. ఇటీవల తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిపై అనుచిత వ్యాఖ్యలు చేసిన నేపథ్యంలో టీపిసిసి రాష్ట్ర లీగల్ సెల్ వైస్ చైర్మన్ యాదిరెడ్డి చేవెళ్ల పిఎస్ లో సీఐ భూపాల్ శ్రీధర్ కి కౌశిక్ రెడ్డి పై ఫిర్యాదు చేశారు. ఈ సందర్భంగా యాదిరెడ్డి మాట్లాడుతూ.. పాడి కౌశిక్ రెడ్డి కాంగ్రెస్ పార్టీలో ఉంటూ బిఆర్ఎస్ కు లీకులు ఇచ్చిన దుర్మార్గుడని తన నియోజకవర్గంలో ప్రజలను బ్లాక్ మెయిల్ చేసి ఓట్లు వేయించుకున్నారని అన్నారు. సీఎం రేవంత్ రెడ్డి గురించి మాట్లాడే నైతిక హక్కు కౌశిక్ రెడ్డికి లేదన్నారు. మరోసారి సీఎంపై అనుచిత వ్యాఖ్యలు చేస్తే బట్టలు ఊడదీసి కొడతామన్నారు. అనుచిత వ్యాఖ్యలు చేసిన కౌశిక్ రెడ్డి పై చర్యలు తీసుకోవాలని పోలీసులను కోరారు. ఈ కార్యక్రమంలో లీగల్ సెల్ అడ్వకేట్ ఆనంద్, మండల లీగల్ సెల్ అధ్యక్షుడు సురేందర్, మహేష్, యూత్ కాంగ్రెస్ సీనియర్ నాయకులు కరుణాకర్ రెడ్డి, గుడిమల్కాపూర్ మార్కెట్ కమిటీ డైరెక్టర్ పాండు యాదవ్ పాల్గొన్నారు.

## యువత మాదకద్రవ్యాల బారిన పడకుండా

# జాగ్రత్త పడాలి

**రాజేంద్రనగర్ కోర్టు సీనియర్ సివిల్ జడ్జి రాధిక**

**చెడు వ్యసనాలకు అలవాటు పడి జీవితం నాశనం చేసుకోవద్దు**

**రాజేంద్రనగర్ సిఐ క్యాస్ట్రో**

**రాజేంద్రనగర్ లోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో మాదక ద్రవ్యాలపై న్యాయ అవగాహన సదస్సు**

**పాల్గొన్న రాజేంద్రనగర్ కోర్టు సీనియర్ సివిల్ జడ్జి రాధిక, సిఐ క్యాస్ట్రో**







**రాజేంద్రనగర్, జూలై 26 (ప్రజా జ్యోతి)** యువత మాదకద్రవ్యాల బారిన పడకుండా జాగ్రత్త పడాలని రాజేంద్రనగర్ కోర్టు సీనియర్ సివిల్ జడ్జి రాధిక పేర్కొన్నారు. శనివారం రంగారెడ్డి జిల్లా రాజేంద్రనగర్ లోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో నిర్వహించిన మాదక ద్రవ్యాలపై న్యాయ అవగాహన సదస్సుకు ముఖ్యాతిథిగా రాజేంద్రనగర్ కోర్టు సీనియర్ సివిల్ జడ్జి రాధిక, రాజేంద్రనగర్ సిఐ క్యాస్ట్రో హాజరై విద్యార్థులకు అవగాహన కల్పించారు.

ఈ సందర్భంగా మాట్లాడుతూ మాదకద్రవ్యాల బారిన పడకుండా యువత తమను తాను ఎలా రక్షించుకోవాలో వివరించారు. చెడు వ్యసనాలకు అలవాటు పడి మాదకద్రవ్యాలు అలవాటు చేసుకోవడం వల్ల జీవితం చిన్న భిన్నం అవుతుందన్నారు. ఒకసారి మాదకద్రవ్యాలకు అలవాటు పడితే దాని నుండి కోలుకోవాలంటే ఎంతో కష్టం అన్నారు దాన్ని దృష్టిలో ఉంచుకొని యువత విద్యపై దృష్టి పెట్టాలి కానీ చెడు వ్యసనాలకు అలవాటు పడద్దని సూచించారు. మాదకద్రవ్యాల పై నివారణకు తీసుకోవలసిన జాగ్రత్తలు వాటి వల్ల కలిగే నష్టాలు ప్రభుత్వ చర్య, సహజ సహకారం గురించి విద్యార్థులకు వివరించారు. రాజేంద్రనగర్ సిఐ క్యాస్ట్రో మాట్లాడుతూ మాదకద్రవ్యాల వినియోగం సామాజిక పెను సవాలుగా మారిందన్నారు. ముఖ్యంగా యువత భవిష్యత్తును నాశనం చేస్తుందని వివరించారు. మాదకద్రవ్యాలు ఎక్కడైనా విక్రయిస్తున్నట్లు వాడుతున్నట్లు తెలిస్తే 100 నెంబర్ కు ఫోన్ చేయాలని విద్యార్థులకు సూచించారు. యువత సమాజంలో మాదకద్రవ్యాల దుష్ప్రభావాలపై అవగాహన పెంపొందించడం ఈ సదస్సు యొక్క ముఖ్య ఉద్దేశం అన్నారు. ప్రభుత్వ కళాశాల ప్రిన్సిపల్ సుధారాణి మాట్లాడుతూ భవిష్యత్తులో మా కళాశాలలో ఇలాంటి అవగాహన కార్యక్రమాలు మరిన్ని నిర్వహిస్తామని మాదకద్రవ్యాల రహిత సమాజాన్ని నిర్మించడానికి కట్టుబడి ఉన్నామని విద్యార్థులచే ప్రతిజ్ఞ చేశారు. ఈ కార్యక్రమంలో జూనియర్ సివిల్ జడ్జి నీలిమ, పబ్లిక్ ప్రాసిక్యూటర్ ప్రవీణ్ నాయక్, బార్ అసోసియేషన్ ప్రెసిడెంట్ యాదగిరి, రాజేంద్రనగర్ ట్రాఫిక్ సిఐ రాజేందర్ గౌడ్, కళాశాల సీనియర్ ఆధ్యాపకులు శ్యాంసుందర్, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## దేశ సైనికుల ప్రాణ త్యాగాలు మరువలేనివి

**సైనికుల ప్రాణాల పునాదులపై స్వేచ్ఛాయుత జీవితం..**

**కంటోన్మెంట్ బోర్డు సభ్యురాలు భానుక నర్మద.**



**తిరుమలగిరి జులై 26 (ప్రజా జ్యోతి)** సికింద్రాబాద్ కంటోన్మెంట్ బోర్డులోని 8వ వార్డు బొల్లారంలో కార్గిల్ విజయ్ దీవస్ దినోత్సవం శనివారం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి కంటోన్మెంట్ బోర్డ్ నామినేటెడ్ సభ్యురాలు బానుక నర్మద ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. కార్గిల్ యుద్ధ సమయంలో వీరమరణం పొందిన జవాన్ లు లాన్స్ నాయక్,ఎంవై రామచందర్ లకు ముందుగా ఘనంగా నివాళు లు అర్పించారు. ఈ సందర్బంగా ఆమె మాట్లాడుతు దేశ రక్షణ కోసం తమ ప్రాణాలను సైతం తృణప్రాయంగా బలిపెట్టిన ఈ దేశ సైనికులకు భారతదేశ ప్రజలంతా ఎప్పటికీ రుణపడి ఉంటారని అన్నారు. వారు సజీవంగా మనమధ్య లేకపోయినప్పటికీ వారి త్యాగాలు మర్చిపోలేమని అన్నారు. రామచందర్ చిన్ననాటి నుండే దేశభక్తితో పెరిగి ఆత్మవిశ్వాసం,ధైర్యంతో భారత సైన్యంలో చేరి సేవలందించారని,1999లో కార్గిల్ యుద్ధ సమయంలో శత్రుదళాలను సమర్థవంతంగా ఎదుర్కొని,చివరి శ్వాస వరకు,దేశ రక్షణ కోసం పోరాడారని ఆయన త్యాగం వల్లే మనం నేడు స్వేచ్ఛాయుత జీవితాన్ని గడుపుతున్నామని అన్నారు. మనమంతా వారి త్యాగాలను స్మరించుకుంటు ఈ దేశాన్ని రక్షించుకోవడంలో మన వంతు బాధ్యతను నిర్వర్తించాలని ఆమె కోరారు. ఈ కార్యక్రమంలో రవి కిరణ్ స్థానిక బిజెపి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## సిఎంఆర్ ఇంజినీరింగ్ కాలేజీలో 12వ పట్టభద్రుల దినోత్సవం




**శేరిలింగంపల్లి,జూలై 26 (ప్రజాజ్యోతి):** మేడ్చల్ లోని సిఎంఆర్ ఇంజినీరింగ్ కాలేజీలో 12వ పట్టభద్రుల దినోత్సవ వేడుకలు శనివారం ఘనంగా నిర్వహించాయి. ఈ కార్యక్రమంలో 2000 మందికి పైగా విద్యార్థులు పట్టాలు అందుకున్నారు. ప్రతిభా కనబరిచిన విద్యార్థులకు గోల్డ్ మెడల్స్ మరియు మెరిట్ అవార్డులు అందజేశారు. శ్రీధర్ గాడే, వైస్ ప్రెసిడెంట్ ఇంజనీరింగ్ రెస్పాన్సిబుల్ ఏ ఐ, ఫ్రెషోవర్క్ ముఖ్య అతిథిగా హాజరై, విద్యార్థులకు ప్రేరణాత్మకంగా ప్రసంగించారు. ఈ కార్యక్రమంలో జాతీయగీతంతో ముగిశాయి. ఈ కార్యక్రమంలో భూపాల్ రెడ్డి (వైస్ చైర్మన్),శ్రీసైలం రెడ్డి (కార్యదర్శి కరస్పాండెంట్), డా. ఎ. శ్రీనివాసుల రెడ్డి (ప్రిన్సిపాల్) అధ్యాపకులు విద్యార్థులు తల్లిదండ్రులు, అధ్యాపకులతో కలిసి ఆనందంగా పాల్గొన్నారు.

## శ్రీ సూర్యగిరి ఎల్లమ్మ ఉత్సవాలను ఘనంగా నిర్వహించాలి

**భక్తులకు ఎలాంటి ఇబ్బంది కలగకుండా అన్ని ఏర్పాట్లు చేస్తాం**

**శ్రీ సూర్యగిరి ఎల్లమ్మ ఆలయ చైర్మన్ రెడ్డిగళ్ళ రత్నం**

**అమ్మవారి బోనాల ఉత్సవాలకు ఘట్టం నిర్వహించేవారు**

**రావిరాల గ్రామానికి చెందిన బైకమ్ వెంకటేశం**





**మహేశ్వరం, జులై 26,(ప్రజా జ్యోతి)** శ్రీ సూర్యగిరి ఎల్లమ్మ ఉత్సవాలను ఘనంగా నిర్వహించాలని శ్రీ సూర్యగిరి ఎల్లమ్మ ఆలయ చైర్మన్ రెడ్డిగళ్ళ రత్నం అన్నారు. రంగారెడ్డి జిల్లా మహేశ్వరం నియోజకవర్గం తుక్కుగూడ మున్సిపల్ రావిరాల గ్రామంలో ఉన్న శ్రీ సూర్యగిరి ఎల్లమ్మ దేవాలయం బ్రహ్మోత్సవాలు వచ్చేలా ఆగస్టులో నిర్వహించేందుకు ఏర్పాటు చేసిన సమావేశంలో శనివారం నాడు ఆలయ చైర్మన్ రెడ్డిగళ్ళ రత్నం పాల్గొన్నారు. అదేవిధంగా గ్రామస్తులు వివిధ పార్టీలకు చెందిన నాయకులు, మాజీ కౌన్సిలర్లు, గ్రామ పెద్దలు గ్రామస్తులతో సమావేశం నిర్వహించడంజరిగింది. ఈ సమావేశంలో ఆగస్టులో నిర్వహించే సూర్యగిరి ఎల్లమ్మ బ్రహ్మోత్సవాలకు ఏర్పాట్లపై చర్చించారు. అలాగే ప్రతి సంవత్సరం సురగిరి ఎల్లమ్మ ఉత్సవాలకు అమ్మవారికి ఘట్టం ఊరేగింపు ఉంటుంది ఈ సంవత్సరం ఘట్టం ఊరేగింపు రావిరాల గ్రామానికి చెందిన బైకం వెంకటేశం ఘట్టం నిర్వహించేందుకు ముందుకు వచ్చారు. వారి ఇంటి నుండి ఘటం తీయడానికి సమావేశంలో తీర్మానం చేశారు. ఘట్టం ఊరేగింపు అంగరంగ వైభవంగా నిర్వహించాలని కోరారు.

అదేవిధంగా దేవాలయానికి వచ్చే రోడ్డు భక్తులకు ఇబ్బందికరంగా ఉందని రోడ్డు వెడల్పు చేయాలని అలాగే భక్తుల కోసం టాయిలెట్లు ఏర్పాటు చేయాలని బ్రహ్మోత్సవాలకి వచ్చే భక్తులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా అన్ని ఏర్పాట్లు చేయాలని దేవాలయ కమిటీని, చైర్మన్ ని అన్ని పార్టీల రాజకీయ నాయకుల గ్రామస్తులు కోరారు. ఈ కార్యక్రమంలో ప్రజా ప్రతినిధులు,మాజీ కౌన్సిలర్లు గ్రామ పెద్దలు గ్రామస్తులు యువకులు తదితరులు పాల్గొన్నారు.

## సమాజ సేవలో సిద్ధనోళ్ల సంజీవ రెడ్డి

**వర్షం నీరు నిలిచిపోవడంతో... ఇబ్బందిపడ్డ వాహనదారులు**

**హైడ్రా సిబ్బంది సాయంతో సమస్య తీర్చిన సిద్ధనోళ్ల**




**కుత్బుల్లాపూర్, జూలై 26 (ప్రజా జ్యోతి)** గత ఐదు రోజులుగా ఎడతెరిపి లేకుండా నగరంలో వర్షం కురుస్తోంది. చాలా చోట్ల నీరు నిలిచి వాహనదారులు, పాదచారులు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ఇదే సీన్ కుత్బుల్లాపూర్ నియోజకవర్గంలో కూడా జరిగింది. 125 డివిజన్ గాజులరామారం చిత్తారమ్మ ఆలయం వెనుక వైపు వర్షం నీటితో రోడ్డు నిండిపోయింది. నాలా బ్రిడ్జ్ పైన వర్షం కారణంగా మెయిన్ రోడ్డులో రెండు అడుగుల ఎత్తున వాన నీరు జామ్ కావడంతో... స్థానికులు, ప్రయాణికులు ఇబ్బందులు ఎదుర్కొన్నారు. ఈ విషయం గమనించిన కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు సిద్ధనోళ్ల సంజీవ రెడ్డి నీటిని స్థానికులతో కలిసి తొలగించేందుకు ప్రయత్నించారు. అయినా ఫలితం లేకపోవడంతో హైడ్రా సిబ్బందిని పిలిచి నీళ్లు తొలగించారు. వర్షం నీటి సమస్య తొలగడంతో... స్థానికులతోపాటు... ఆ మార్గంలో ప్రయాణించే వాహనదారులు హర్షం వ్యక్తం చేస్తూ...సిద్ధనోళ్ల సంజీవ రెడ్డిని అభినందించారు.

## రోడ్డుపై గుంతలను పూడ్చండి

**బిఆర్ఎస్ నేత రాజ్ కుమార్ గౌడ్**

**అధ్వానంగా పామేన చనువల్లి రోడ్డు**





**చేవెళ్ల జూలై 26(ప్రజా జ్యోతి):** పామేన నుంచి చనువల్లి వెళ్లే రోడ్డు మార్గం గుంతలు పడి అధ్వానంగా మారింది. రోజు ఈ రోడ్డుపై ప్రయాణించే రైతులు, వాహనదారులు విద్యార్థులు గుంతల వల్ల నాన్న ఇబ్బందులు పడుతున్నారని రోడ్లు సరిగా లేక గ్రామానికి బస్సులు రావడంలేదని బిఆర్ఎస్ నాయకుడు రాజ్ కుమార్ గౌడ్ అన్నారు. గుంతల వల్ల రోజు ప్రమాదాలు చోటు చేసుకుంటున్నాయని అధికారులకు ఈ గుంతలు కనిపించడం లేవా అని ప్రశ్నించారు. వెంటనే సంబంధిత అధికారులు పామేన నుంచి చనువల్లి వెళ్లే రోడ్డుపై ఏర్పడ్డ గుంతలకు మరమ్మత్తులు చేయించాలని అధికారులను కోరారు

## మహిళలను కోటీశ్వర్లుగా చేయడమే

# ప్రభుత్వ లక్ష్యం

**ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్**

**బండ్లగూడలో మహిళా సమైక్యలకు 5 కోట్ల 50 లక్షల వడ్డీ లేని రుణాల చెక్కుల పంపిణీ**

**మెప్మా ఆధ్వర్యంలో మహిళా సమైక్యలు ఏర్పాటు చేసిన స్వీట్ అండ్ ఫుడ్ ఫెస్టివల్ ను ప్రారంభించిన ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్**





**రాజేంద్రనగర్, జూలై 26 (ప్రజా జ్యోతి)** రాష్ట్రంలో మహిళలను కోటీశ్వర్లుగా చేయడమే ప్రభుత్వ లక్ష్యం అని రాజేంద్రనగర్ ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్ అన్నారు. రంగారెడ్డి జిల్లా రాజేంద్రనగర్ నియోజకవర్గం బండ్లగూడ జాగిర్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని వీరభద్ర ఫంక్షన్ హాల్ లో నిర్వహించిన ఇందిరా మహిళ శక్తి సంబరాల కార్యక్రమానికి రాజేంద్రనగర్ ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్ ముఖ్యఅతిథిగా హాజరై మహిళా సంఘాలకు 5 కోట్ల 50 లక్షల రూపాయల వడ్డీ లేని రుణాల చెక్కులను శనివారం బండ్లగూడ జాగిర్ మున్సిపల్ కార్పొరేషన్ కమిషనర్ శరత్ చంద్ర తో కలిసి ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్ మహిళా సంఘాల సభ్యులకు అందజేశారు. అనంతరం బండ్లగూడ జాగిర్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని మెప్మా ఆధ్వర్యంలో మహిళా సమైక్యలు ఏర్పాటు చేసిన స్వీట్ అండ్ ఫుడ్ ఫెస్టివల్ ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్ ప్రారంభించి మహిళా సమైక్యల కృషిని అభినందించారు.

ఈ సందర్భంగా మాట్లాడుతూ రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అయ్యాక మహిళల అభివృద్ధికి మహిళల సంక్షేమానికి పెద్ద పీట వేశారన్నారు ప్రభుత్వం ఏర్పడ్డ వెంటనే మహిళలకు ఆర్టీసీ బస్సుల్లో ఉచిత ప్రయాణాన్ని అమలు చేశారన్నారు. 200 యూనిట్ల ఉచిత విద్యుత్ తో పాటు 500 కే గ్యాస్ సిలిండర్ పథకాన్ని అమలు చేసి మహిళల పేరిటే ఇందిరమ్మ ఇండ్ల పథకాన్ని ప్రవేశపెట్టి ఇందిరమ్మ ఇండ్లను అందజేయడం జరిగిందన్నారు. మహిళలు ఆర్థికంగా బలోపేతం అయితేనే కుటుంబం బాగుంటుంది సమాజం అభివృద్ధి చెందని అన్నారు. ప్రభుత్వం మహిళల అభ్యున్నతి కట్టుబడి ఉందని అందులో భాగంగానే వడ్డీ లేని రుణాలను అందించి వారి వ్యాపారాలు స్వయం ఉపాధిని ప్రోత్సహిస్తుందన్నారు. ఈ నిధులను సద్వినియోగం చేసుకుని మహిళలు మరింతగా అభివృద్ధి సాధించాలని ఆకాంక్షించారు.

ఈ కార్యక్రమంలో బండ్లగూడ జాగిర్ మున్సిపల్ కార్పొరేషన్ ప్రత్యేక అధికారి శ్రీధర్, మార్కెట్ కమిటీ చైర్మన్ రాందాస్, చంద్రశేఖర్ రెడ్డి, రంగారెడ్డి జిల్లా మెప్మా పిడి వెంకటనారాయణ, మేనేజర్ పర్వతాలు,

మాజీ మేయర్ బుర్ర మహేందర్ గౌడ్, నాయకులు కృష్ణారెడ్డి, సాగర్ గౌడ్, పాప యాదవ్, సురేష్ గౌడ్, హరీష్ గౌడ్, మహిళా సంఘాల సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## బాధ్యతాయుతమైన పౌరులుగా ఉండాలి

**ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర మాజీ సిఎస్ ఎల్వి సుబ్రహ్మణ్యం**

**తీగల కృష్ణారెడ్డి ఇంజనీరింగ్ కళాశాలలో 5వ గ్రాడ్యుయేషన్ డే**







**మహేశ్వరం, జులై 26,(ప్రజా జ్యోతి)** బాధ్యతాయుతమైన పౌరులుగా ఉండాలని ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర మాజీ సిఎస్ ఎల్వి సుబ్రహ్మణ్యం అన్నారు. మహేశ్వరం నియోజకవర్గం మీర్పేట్ లోని తీగల కృష్ణారెడ్డి ఇంజనీరింగ్ కళాశాలలో 5 వ గ్రాడ్యుయేషన్ డే సందర్భంగా ముఖ్య అతిథిగా ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర మాజీ సిఎస్ ఎల్వి సుబ్రహ్మణ్యం పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎల్వి సుబ్రహ్మణ్యం మాట్లాడుతూ గ్రాడ్యుయేషన్ డే సందర్భంగా పట్టభద్రులైన విద్యార్థిని విద్యార్థులకు శుభాకాంక్షలు అభినందనలు తెలుపుతూ తెలిపారు బాధ్యతాయుతమైన పౌరులుగా ఉండాలని విద్యార్థులు విజయవంతం గా గ్రాడ్యుయేట్లుగా తీర్చిదిద్దటం ఇన్ని వేల మందికి విద్యను అందిస్తున్న కృష్ణా రెడ్డి కి కళాశాల యాజమాన్యం కు అభినందనలు తెలిపారు. ముఖ్యంగా విద్యార్థిని విద్యార్థులు గ్రాడ్యుయేషన్ కంప్లీట్ అవగానే ఉన్నతమైన శిఖరాలను అధిరోహించే విధంగా మీరు భవిష్యత్ కార్యాచరణ ఏర్పాటు చేసుకొని రాబోయే కాలానికి మారుతున్న టెక్నాలజీకి అనుకూలంగా కోర్సులను ఎంపిక చేసుకుని ముందుకు సాగాలని కోరారు. నేర్చుకున్న విద్యతో పాటు సంస్కారం గురువులను గౌరవించడం తల్లిదండ్రులను గౌరవించడం చదువే కాకుండా సమాజానికి కూడా ఉపయోగపడేలా ఏదైనా ఒక మంచి పని నేర్చుకొని ముందుకు సాగాలని కోరారు. ఈ కార్యక్రమంలో కళాశాల చైర్మన్ తీగల కృష్ణారెడ్డి, సెక్రటరీ హరినాథ్ రెడ్డి, ట్రెజరర్ అమర్నాథ్ రెడ్డి, మాజీ జిల్లా పరిషత్ చైర్పర్సన్ తీగల అనిత రెడ్డి, ప్రిన్సిపల్స్ రవిశంకర్, మురళీమోహన్, హెచ్వోడీలు అధ్యాపకులు, విద్యార్థిని విద్యార్థులు వారి తల్లిదండ్రులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో చేరండి

**డిగ్రీ స్పెషల్ ఫేస్ ను విద్యార్థులు సద్వినియోగం చేసుకోండి**

**ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ కాంచనలత**



**చేవెళ్ల జూలై 26(ప్రజా జ్యోతి):** డిగ్రీ కళాశాలలో అడ్మిషన్లు స్పెషల్ ఫేసును విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలని చేవెళ్ల ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ కాంచనలత అన్నారు. ఈ సందర్భంగా శనివారం ఆమె ఒక ప్రకటనను విడుదల చేశారు. ప్రభుత్వం నిర్వహిస్తున్న దోస్త్ వెబ్సైట్ ద్వారా డిగ్రీ అడ్మిషన్ల స్పెషల్ ఫేస్ శుక్రవారం నుండి ప్రారంభించబడిందని తెలిపారు. దరఖాస్తు తేదీలు జూలై 25 నుండి 31 వరకు కొనసాగుతాయని సీట్ల కేటాయింపు ఆగస్టు 3న నిర్ణయిస్తారన్నారు. ఆగస్టు 4 నుండి 6 వ తేదీ వరకు కళాశాలలకు హాజరు కావాల్సి ఉంటుందన్నారు. గ్రామీణ ప్రాంత విద్యార్థులు ఈ స్పెషల్ ఫేసులో తమ భవిష్యత్తు కోసం ఈ అవకాశాన్ని వినియోగించుకోవాలని చేవెప్రభుత్వ డిగ్రీ కళాశాలలో బీకాం, బిఎ, బీఎస్సీ కోర్సులు అందుబాటులో ఉన్నాయని తెలిపారు. విద్యార్థులు ఉజ్వల భవిష్యత్తు కోసం నాణ్యమైన విద్య వాతవరణం చేవెళ్ల ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ఉందని అనుభవజ్ఞులైన అధ్యాపకులు ఉన్నారని తగిన సమయంలో అడ్మిషన్ తీసుకొని విద్యారంగంలో ముందడుగు వేయాలని కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ కాంచనలత బోధన సిబ్బంది ఆకాంక్షించారు. వివరాల కోసం విద్యార్థులు 8328176599, 9490117490 నెంబర్లను సంప్రదించాలని సూచించారు.

## తెలంగాణ గెజిటెడ్ అధికారుల
# సంఘం జిల్లా శాఖ నగర శాఖ సమావేశం



శేరిలింగంపల్లి, జూలై 26 (ప్రజాజ్యోతి): తెలంగాణ గెజిటెడ్ అధికారుల సంఘం, హైదరాబాద్ జిల్లా శాఖ,నగర శాఖ సంయుక్త కార్యవర్గ సమావేశం 26.07.2025 న సాయంత్రం 4:00 గంటలకు ఎస్.వి.భవన్, మసాబ్ ట్యాంక్, హైదరాబాద్ లో నిర్వహించబడింది .ఈ సమావేశాన్ని హైదరాబాద్ జిల్లా శాఖ సంఘం అధ్యక్షుడు ఎం.బి. కృష్ణ యాదవ్,నగర శాఖ అధ్యక్షుడు జి. వెంకటేశ్వర్లు, హైదరాబాద్ జిల్లా శాఖ కార్యదర్శి మహమ్మద్ అబ్దుల్ ఖాదర్,నగర శాఖ కార్యదర్శి ఎస్. నిరంజన్ రెడ్డి ప్రారంభించారు.ఈ కార్యక్రమానికి ప్రత్యేక అతిథులుగా టి.జి.ఓ రాష్ట్ర అధ్యక్షుడు ఏలూరి శ్రీనివాస్ రావు,ప్రధాన కార్యదర్శి ఏ. సత్యనారాయణ హాజరై,అంశాలపై విశ్లేషణాత్మకంగా చర్చించారు. అనంతరం క్రింది అజెండా అంశాలపై ఏకగ్రీవంగా తీర్మానాలు చేయబడ్డాయి. తెలంగాణ గెజిటెడ్ అధికారుల సంఘం, హైదరాబాద్ జిల్లా మరియునగర శాఖ పరస్పర సహాయక హౌసింగ్ సొసైటీ లిమిటెడ్, హైదరాబాద్"ను అధికారికంగా స్థాపించే అవసరమైన చట్టపరమైన ప్రక్రియలను తక్షణం ప్రారంభించాలని ఈ సమ 1/2 తీర్మానిస్తుంది.

2025 సంవత్సరానికి సభ్యత్వ నమోదును వేగవంతం చేసేందుకు జిల్లా స్థాయిలో కార్యాచరణ ప్రణాళిక రూపొందించి, ప్రతి శాఖ కార్యాలయంలో సభ్యత్వ డ్రైవ్ ప్రారంభించాలని తీర్మానించబడింది. హైదరాబాద్ కలెక్టరేట్ లేదా సమీప ప్రభుత్వ భవనంలో హైదరాబాద్ జిల్లా శాఖ మరియు నగర శాఖ సంఘం శాఖకు ఒక గది కేటాయించాల్సిందిగా అధికారులకు అధికారిక వినతి పత్రం పంపించాలని ఈ సమావేశం తీర్మానిస్తుంది. టీజీఓ హైదరాబాద్ జిల్లా మరియు టీజీఓ సిటీ బ్రాంచ్ ఉద్యోగులకు ప్రభుత్వం స్థలాలను కేటాయించాలని తీర్మానించారు.పై తీర్మానాలు కార్యవర్గ కమిటీ సభ్యులచే ఏకగ్రీవంగా ఆమోదించబడ్డాయి. ఈ సమావేశానికి రాష్ట్ర అధ్యక్షులు ఏలూరి శ్రీనివాసరావు, ప్రధాన కార్యదర్శి ఏ.సత్యనారాయణ,టీజీఓ హైదరాబాద్ జిల్లా అసోసియేట్ అధ్యక్షులు జి. అశన్న, కోశాధికారి ఎం.వి. రమణ, ఉపాధ్యక్షులు డా. ఎన్. సురేందర్,బి. శ్రవణ్ కుమార్ గౌడ్,ఎ. రాజేందర్,ఎస్. ఎంజులా రెడ్డి,ఎన్. శ్రీనివాసులు, పి. రాధాకృష్ణ, సంయుక్త కార్యదర్శులు మహమ్మద్ గౌస్,వి. శ్రీరాం, డా. సునీతా జోషి, డా. కె. రాజశేఖర్,జి. ప్రభాకర్, డా. కె. విద్యాసాగర్, జి. వెంకటరమణ రెడ్డి, ఆర్గనైజింగ్ సెక్రటరీ డా. బి. కుమార్, ప్రచార కార్యదర్శులు,జి. శ్రవణ్ కుమార్ రెడ్డి, కార్యాలయ కార్యదర్శి డి. గోపాలకృష్ణ, సాంస్కృతిక కార్యదర్శి డా. కె. రమేష్, క్రీడల కార్యదర్శి డా. ఎం. సందీప్ కుమార్, కార్యవర్గ సభ్యులుకె. రామాంజ నేయులు,వి. స్వప్నిల్, డా. ఎ. అమరవతి యాదవ్,సి. వివేకానంద రెడ్డి, షేక్ చంద్ బాషా,ఎస్.చంద్రశేఖర్ గౌడ్,బి.జ్యోతి,టీజీఓ సిటీ బ్రాంచ్ అసోసియేట్ అధ్యక్షులు డా.బాబు బేరీ, పి. సబిత, ఉపాధ్యక్షులు కె. మహేష్ కుమార్, బి.స్వరూప రాణి, ఎం.లావణ్య, కె. వినోద్ రెడ్డి, సంయుక్త కార్యదర్శులు డా.పి. యశోద, ఎన్.జె. సైదులు, జె. వెంకటయ్య, ఎస్. వెంకటేశ్వర్లు, బి. వెంకటేశ్వర్లు, ఆర్గనైజింగ్ కార్యదర్శులు ప్రభాకర్ శ్రీవాస్తవ, ఎం.డి. సయీదుద్దీన్, సాంస్కృతిక కార్యదర్శులు వి. సముజ్వాల, పి. పద్మలత, ప్రచార కార్యదర్శులు పి. యాదగిరి, బి. వెంకటేశ్వర్లు, క్రీడల కార్యదర్శి వై. శ్రీనివాస్,తదితరులు పాల్గొన్నారు.

# అకాల వర్షాల పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండండి

**బిఆర్ఎస్ పార్టీ చేవెళ్ళ మండల అధ్యక్షులు పెద్దోళ్ల ప్రభాకర్**



చేవెళ్ల జూలై 26(ప్రజా జ్యోతి): ఇటీవలగా రాష్ట్రంలో చోటు చేసుకుంటున్న అకాల వర్షాలను దృష్టిలో ఉంచుకొని చేవెళ్ళ ప్రజలు అప్రమత్తంగా ఉండాలని బిఆర్ఎస్ మండల అధ్యక్షుడు పెద్దోళ్ల ప్రభాకర్ గారు విజ్ఞప్తి చేశారు. వర్షాల నేపథ్యంలో ప్రజలు అప్రమత్తంగా ఉండాలని ఎలాంటి విపత్తులు ఎదురైతే అధికారులు లేదా స్థానిక నాయకులకు వెంటనే సమాచారం ఇవ్వాలని తెలిపారు. ప్రతి ఒక్కరూ జాగ్రత్తగా ఉండాలని ఆయన పేర్కొన్నారు.అత్యవసరమైతే తప్ప బయటకు రావద్దని,నీటిలో ఉండే వంతెనలు, కట్టలు దాటవద్దు,జలపాతాలు, వాగులు, నదులు, చెరువులకు వెళ్లవద్దు.గ్రామాలలో ఎలక్ట్రిక్ పోల్లు, వైర్లను బట్టలు ఆరేసే ఇనుప వైర్లను తాకవద్దని సూచించారు.పురాతన భవనాలకు దగ్గరగా ఉండవద్దన్నారు. తల్లిదండ్రులు పిల్లలపై ప్రత్యేక శ్రద్ధ వహించాలన్నారు.

# కార్గిల్ విజయవీర్ సైనికులకు ఘన నివాళులు




తిరుమలగిరి జూలై 26 (ప్రజా జ్యోతి) పాకిస్థాన్ ముష్కరుల ముసుగులో ఉన్న సైనికులపై1999జులై 26న మన దేశ సైనికులు సాధించిన విజయానికి గుర్తుగా కార్గిల్ విజయ్ దివస్ నిర్వహిస్తారని కంటోన్మెంట్ బోర్డు మాజీ ఉపాధ్యక్షులు జంపన ప్రతాప్ అన్నారు.కార్గిల్ విజయ్ దివస్ పురస్కరించుకుని బోయినపల్లి ప్లే గ్రౌండ్ వాకర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో సర్కిల్ కార్యాలయంలో కార్గిల్ యుద్ధంలో దేశం కోసం ప్రాణ త్యాగం చేసిన వీర సైనికులకు నివాళులర్పించారు.

సైనికుల భద్రతా సేవలతోనే మనం స్వేచ్ఛగా జీవిస్తున్నామని అన్నారు.మనదేశ సైనికుల పోరాటానికి శత్రు దేశ సైనికులు తలోగ్గి వెను తిరిగారని అన్నారు .అదేవిధంగా బండి శ్రీనివాస్ మాట్లాడుతు మనదేశ సైనికుల భద్రతతో మనం స్వేచ్ఛాయిదా వాతావరణంలో సురక్షితంగా జీవిస్తున్నామని అన్నారు.ఈ కార్యక్రమంలో రేజ్లింగ్ కోచ్ సాయిబాబా యాదవ్,మధు,యాదగిరి,సత్యనారాయణ యాదవ్,సురేష్ యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

# సృష్టి టెస్ట్ ట్యూబ్ సెంటర్లో అధికారుల ఆకస్మిక తనిఖీలు..

**గతంలోను ఆసుపత్రి మోసాలు గుర్తించిన అధికారులు.**



తిరుమలగిరి జులై 26 (ప్రజా జ్యోతి) సికింద్రాబాద్ లోని సృష్టి టెస్ట్ ట్యూబ్ బేబీ సెంటర్ లో పోలీసులు శనివారం ఆకస్మికంగా తనిఖీలు చేపట్టారు.సృష్టి టెస్ట్ ట్యూబ్ సెంటర్లో చికిత్స పొందిన ఓ మహిళ సంతానం కోసం వైద్యురాలిని ఆశ్రయించగా ఆమే భర్త వీర్య కనాలతో టెస్ట్ ట్యూబ్ బేబీని సృష్టించగలమని చెప్పడంతో నమ్మి బాధితురాలు ఆ ఆసుపత్రి వైద్యురాలి వద్ద చికిత్స తీసుకుంది.కొద్ది నెలల అనంతరం ఆమె కు సంతానం కలిగిన తర్వాత పుట్టిన బిడ్డ కు వారు డిఎన్ఏ టెస్టులు చేయించగా ఆ డిఎన్ఏ వేరే వారిదిగా రిపోర్టులు రావడంతో మోసపోయామని గ్రహించి బాధితులు గోపాలపురం పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేశారు.బాధితుల ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకున్న పోలీసులు,వైద్యశాఖ,రెవెన్యూ శాఖల అధికారులతో కలిసి టెస్ట్యూబ్ సెంటర్లో తనిఖీలు చేపట్టారు.ఆసుపత్రి అనుమతులను పరిశీలించడంతోపాటు గతంలో కూడా ఇదే మాదిరిగా మోసం చేసిన కేసులు ఉన్నట్లు అధికారులు గుర్తించారు.ఎంత మందికి ఇలాంటి వైద్యం చేసారు అనే అంశంపై పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు.ఇలాంటి ఆసుపత్రుల పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని అధికారులు సూచిస్తున్నారు.

# పరమేశ్వర కాలనీలో ఘనంగా శ్రీశ్రీశ్రీ పోచమ్మ అమ్మవారి విగ్రహ ప్రతిష్టాపన

**పరమేశ్వర కాలనీ సంక్షేమ సంఘం అధ్యక్షుడు సుంకరి వెంకన్న గౌడ్**



అబ్దుల్లాపూర్ మెట్టు జూలై 26 (ప్రజా జ్యోతి) హయత్ నగర్ పరమేశ్వర కాలనీ లోని కమ్యూనిటీ హాల్ ముందర శనివారం నూతనంగా శ్రీశ్రీశ్రీ పోచమ్మ అమ్మవారి విగ్రహ ప్రతిష్టాపన, పోతురాజు విగ్రహ ప్రతిష్టాపనలు వేద పండితుల మంత్రోచ్చారణాల నడుమ భక్తిశ్రద్ధలతో ఘనంగా ఏర్పాటు చేయడం జరిగిందని పరమేశ్వర కాలనీ సంక్షేమ సంఘం అధ్యక్షుడు సుంకరి వెంకన్న గౌడ్ తెలిపారు .నేడు పరమేశ్వర కాలనీలో బోనాల పండుగను పురస్కరించుకొని కాలనీలోని మహిళలందరూ అమ్మవారికి సమర్పించుకునే బోనాలను తమ ఇళ్ల వద్ద నుండి ఉదయం10:00 గంటలకు ఊరేగింపుగా బయలుదేరి నేరుగా కమ్యూనిటీ హాల్ వద్ద నూతనంగా నిర్మించిన శ్రీశ్రీశ్రీ పోచమ్మ అమ్మవారి ఆలయం వద్దకు చేరుకొని అమ్మవారికి బోనాలను సమర్పించు కోవాల్సిందిగా ఆయన విజ్ఞప్తి చేశారు. భక్తులకు ఎలాంటి అసౌకర్యాలు తలెత్తకుండా నూతనంగా నిర్మించిన ఆలయానికి విచ్చేసే భక్తుల కోసం అన్ని సౌకర్యాలు కల్పించడం జరిగిందని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో వ్యవస్థాపక అధ్యక్షులు ముద్దం పరమేష్ గౌడ్, సంయుక్త కార్యదర్శి ఆలకుంట్ల శ్రీధర్, కందాల చంద్రారెడ్డి, తాళ్ల శంకర్ గౌడ్, ముత్యాల గౌడ్, ప్రసాద్, అక్కి రమేష్, రాపోలు జ్ఞానేశ్వర్, కంకణాల మల్లారెడ్డి తదితరులు పాల్గొన్నారు

# ఘనంగా పట్లోళ్ల హనుమంత్ రెడ్డి జన్మదిన వేడుకలు

**జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన డిసిఎంఎస్ చైర్మన్ కృష్ణారెడ్డి**



చేవెళ్ల జూలై 26(ప్రజా జ్యోతి): కమ్మెట మాజీ సర్పంచ్ పట్లోళ్ల హనుమంత్ రెడ్డి పుట్టినరోజు వేడుకలు ఆయన అభిమానులు బిఆర్ఎస్ నాయకులు ఘనంగా నిర్వహించారు. పుట్టినరోజు సందర్భంగా డీసీఎంఎస్ చైర్మన్ పట్లోళ్ల కృష్ణారెడ్డి హనుమంత్ రెడ్డిని శాలువతో సన్మానించి కేక్ కట్ చేయించారు. హనుమంత్ రెడ్డి నిండు నూరేళ్లు ఆయురారోగ్యాలతో ఉండాలని పార్టీలో ఉన్నతమైన పదవులు పొందాలని ప్రజలకు మరింత సేవ చేయాలని వారు ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో మాధవరెడ్డి, మహేందర్ రెడ్డి, బిఆర్ఎస్ నాయకులు పాల్గొన్నారు.

# సమాజంలో విద్యతో పాటు విలువలు కూడా నేర్చుకోవాలి.



తిరుమలగిరి జూలై 26 (ప్రజా జ్యోతి) విద్య అంటే పుస్తకాలకే పరిమితం కాదని నిజమైన విద్య అనేది చిన్న హృదయాలను తాకినప్పుడే,నిజమైన విలువలు జీవితంలో అమలైనప్పుడే సమాజం అభివృద్ధిలో ముందుకు సాగుతుందని సెయింట్ పీటర్స్ పాఠశాల కరస్పాండెంట్ టివి రెడ్డి అన్నారు.శనివారం పాఠశాలలో సమాజంలో విలువలు ,పెద్దలను ఎలా గౌరవించాలి అనే అంశంపై విద్యార్థులకు అవగాహన సదస్సు నిర్వహించారు.ఈ సందర్భంగా విద్యార్థుల్లో సానుభూతి,తరాల మధ్య సంబంధం సమాజంతో అనుబంధాన్ని పెంపొందించడాన్ని లక్ష్యంగా తీ ఈ కార్యక్రమాన్ని నిర్వహించినట్లు కరస్పాండెంట్ తెలిపారు.అదేవిధంగా డైరెక్టర్ టి అరుణ రెడ్డి మాట్లాడుతు సమాజంలో విలువలు అనే అంశంపై విద్యార్థులకు నిర్వహించిన కార్యక్రమం పాఠశాల పాఠ్యతత్వంలో లోతుగా నాటబడిన ఒక విలువ అని,విలువలతో కూడిన సేవా దృక్పథం లేకుండా ఉన్నజ్ఞానానికీ,విజ్ఞానానికీ అర్థం అన్నారు.ప్రిన్సిపల్ డాక్టర్ కె సువర్ణ మాట్లాడుతు విద్యార్థులకు తమ గుండెల గేట్లు తెరిచి ఆదరించడమే కాకుండా,జీవితాన్ని చూసే కొత్త కోణాన్ని నేర్పించారని,ఈ అనుభవం పాఠ్య పుస్తకాలకన్నా గొప్ప జీవ పాఠం అని అన్నారు.ఈ సందర్భంగా 6,7 తరగతుల విద్యార్థులు నిర్వహించిన పలు సాంస్కృతిక కార్యక్రమాలు అందరిని ఎంతో హత్తుకున్నాయి.విద్యార్థులు కార్యక్రమానికి హాజరైన వృద్ధులతో గడిపిన క్షణాలు అందర్నీ కంటతడి పెట్టించాయి

# మజీద్‌పూర్ ప్రభుత్వ పాఠశాలకు
# లక్ష రూపాయల ఆర్థిక సాయం

**బోర్ వెల్ ఏర్పాటుకు ముందుకు వచ్చిన రాజధాని స్కూల్ అధినేత చంద్రశేఖర్ రావు**



అబ్దుల్లాపూర్ మెట్టు జూలై 26 (ప్రజా జ్యోతి) అబ్దుల్లాపూర్ మెట్టు మండలం పరిధిలోని మజీద్‌పూర్ గ్రామంలో గల ప్రభుత్వ పాఠశాలలో నీటి సమస్యను పరిష్కరించేందుకు బోర్‌వెల్ ఏర్పాటుకు రూ. 1 లక్ష రూపాయల ఆర్థిక సాయాన్ని అందజేసి ఇతరులకు ఆదర్శంగా నిలిచారు రాజధాని స్కూల్ అధినేత చంద్రశేఖర్ రావు.ఈ సహాయాన్ని రాజధాని స్కూల్ అధినేత శ్రీ చంద్రశేఖర్‌రావు పాఠశాల ప్రధానోపాధ్యాయులు వి. విజయ్ భాస్కర్‌రెడ్డి కి చెక్కు ద్వారా అందజేయడం జరిగింది. విద్యార్థుల మౌలిక సదుపాయాల మెరుగుదలకు ఇది ఎంతో దోహదపడనుందని స్థానికులు అభిప్రా యపడ్డారు.

**నీటి కొరత పిల్లలకు ఇబ్బంది:**

మజీద్‌పూర్ పాఠశాలలో విద్యార్థుల సంఖ్య రోజు రోజుకీ పెరుగుతుండడంతో తాగునీటి సమస్య పెద్ద అడ్డంకిగా మారింది.పాఠశాలలో బోర్‌వెల్ లేకపోవడం వల్ల పిల్లలు నీటి కోసం ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు.ఈ నేపథ్యంలో బోర్ వేయించేందుకు ఆర్థిక సహాయం చేయడం అభినందనీయం.

**సామాజిక బాధ్యతకు మార్గదర్శకం:**

నేటి బాలలే నేటి భావి భారత పౌరులు అని భావించి ప్రభుత్వ పాఠశాలల అభివృద్ధిలో తన వంతుగా సహాయం చేస్తూ సమాజంపట్ల చంద్ర శేఖర్‌రావు చూపిన బాధ్యతాయుత దృక్పథం అందరికీ ప్రేరణగా నిలుస్తోంది.

"విద్యా రంగం అభివృద్ధి చెందాలంటే మౌలిక సదుపాయాలు ప్రాథమికమైనవి. అందులో భాగంగా బోర్‌వెల్ ఏర్పాటుకు తన వంతు ఈ సహాయాన్ని అందిస్తు న్నాము అని ఆయన తెలిపారు.

**ధన్యవాదాలు తెలియజేసిన ప్రధానోపాధ్యాయులు:**

ఈ సందర్భంగా ప్రధానోపాధ్యాయులు విజయ్ భాస్కర్‌రెడ్డి మాట్లాడుతూ చంద్రశేఖర్ రావు అందించిన సాయం పాఠశాలలో విద్యను అభ్యసిస్తున్న విద్యార్థులకు ఉపయోగంగా ఉంటుందన్నారు .విద్యార్థుల అవసరాలను గుర్తించి చేసిన సహాయం తమకు ఎంతో మద్దతుగా నిలుస్తుందని ఈ సందర్భంగా ఆయనకు కృతజ్ఞతలు తెలిపారు.ఈ సహాయం గ్రామానికి చెందిన కాంగ్రెస్ సీనియర్ నేత అనుపాటి బాలజగదీశ్వర్ చొరవతో ఈ సహాయం అందించడం జరిగిందని. వారికి ధన్యవాదాలు తెలియజేస్తున్నామన్నారు.

ఈ సాయం విద్యా రంగానికి శక్తినిచ్చే విధంగా మరింత మందిని ప్రేరేపించేలా ఉండటం విశేషం.మంచినీటి సమస్యను పరిష్కరించేందుకు మజీద్‌పూర్ పాఠశాలలో త్వరలోనే బోర్‌వెల్ పనులు ప్రారంభిస్తామన్నారు.

ఈ కార్యక్రమంలో డా.బాబుజీ (యోగా ట్రైనర్), కే.నర్సయ్య (అడ్వకేట్),రామకృష్ణాచారి, అనుపాటి బాలజగదీశ్వర్ (కాంగ్రెస్ సీనియర్ నేత), ప్రైమరీ స్కూల్ హెచ్ఎం మహేష్, టీచర్ల బృందం, విద్యార్థులు పాల్గొన్నారు.

# స్థానిక సంస్థల ఎన్నికల్లో ఎగిరేది బిజెపి జెండానే

**బిజెపి జిల్లా ఎన్నికల ఇన్చార్జి పాపారావు**

**మండల ఎన్నికల ఇన్చార్జి బోసుపల్లి ప్రతాప్**

**స్థానిక సంస్థల ఎన్నికలపై బీజేపీ శ్రేణుల సమావేశం**

**కార్గిల్ దివస్ సందర్భంగా సైనికులకు నివాళులు**



యాచారం, జులై 26 (ప్రజాజ్యోతి): స్థానిక సంస్థల ఎన్నికల్లో బిజెపి జెండా ఎగరడం ఖాయమని బిజెపి జిల్లా ఎన్నికల ఇన్చార్జి పాపారావు, సీనియర్ నాయకులు క్రమశిక్షణ కమిటీ సభ్యులు, మండల ఎన్నికల ఇన్చార్జి బోసుపల్లి ప్రతాప్ అన్నారు. రానున్న స్థానిక సంస్థల ఎన్నికల నేపథ్యంలో మండల కేంద్రంలో శనివారం మండల బిజెపి అధ్యక్షులు జరుప్ల విజయ్ కుమార్ ఆధ్వర్యంలో చౌదర్పల్లి గేటు వద్ద బిజెపి శ్రేణులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడారు. గత ఎన్నికల్లో కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజల్ని మభ్యపెట్టి అమలుకు సాధ్యం కానీ హామీలను ఇచ్చిందని ఈ క్రమంలో ప్రజలకు ఇచ్చిన అన్ని హామీలను నెరవేర్చకపోవడంతో ప్రజలు కాంగ్రెస్ ప్రభుత్వాన్ని నమ్మే పరిస్థితిలో లేరన్నారు. హామీల విషయంలో రోజుకో మాట చెబుతూ కాలయాపన చేస్తుందని అన్నారు. ఇక గత బిఆర్ఎస్ ప్రభుత్వ పదేళ్ల పాలనలో ప్రజలంతా అసంతృప్తిగానే ఉన్నారని అన్నారు. ప్రజల అసంతృప్తికి గురైన బిఆర్ఎస్ పార్టీ నేడు ఆచూకీ లేకుండా పోయిందని అన్నారు. కేంద్రంలో బిజెపి ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు, అభివృద్ధి పనులను ప్రజలతో మమేకమై ప్రజల ముంగిట్లోకి తీసుకెళ్తూనే బిజెపి నాయకులు కలిసికట్టుగా పనిచేయాలని పిలుపునిచ్చారు. స్థానిక సంస్థల ఎన్నికల్లో ఎంపీపీ జడ్పిటిసి స్థానాలను కైవసం చేసుకోవడంతోపాటు సర్పంచులు, ఎంపీటీసీలు అత్యధిక స్థానాల్లో గెలుపొందాలని అన్నారు. సమావేశం అనంతరం కార్గిల్ దివాస్ సైనికులకు నివాళులు అర్పించారు. జిల్లా ఎన్నికల కన్వీనర్ అందెల శ్రీరాములు యాదవ్, కిసాన్ మోర్చా రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మర్రిపల్లి అంజయ్య యాదవ్, మాజీ మండల అధ్యక్షులు తాండ్ర రవీందర్, పగడాల శ్రీశైలం, నాయకులు రాయకంటి విజయ్ కుమార్, నడికుడి కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

# లంచం తీసుకుని ఏసీబీ అధికారులకు దొరక్కుండా పరారైన పంచాయతీ కార్యదర్శి సురేందర్


**ఇంటి నిర్మాణం విషయంలో లక్ష రూపాయలు లంచం డిమాండ్ చేసిన ఇనుముల నర్వ పంచాయతీ కార్యదర్శి సురేందర్**

**శంషాబాద్ లోని కారులో 50 వేలు లంచం తీసుకున్న పంచాయతీ కార్యదర్శి సురేందర్**

**ఏసీబీ అధికారులను చూసి కారుతో పరారైన పంచాయతీ కార్యదర్శి సురేందర్**

**కేసు నమోదు చేసిన ఏసీబీ అధికారులు**





రాజేంద్రనగర్, జూలై 26 (ప్రజా జ్యోతి) ఇంటి నిర్మాణం విషయంలో ఓ గ్రామ పంచాయతీ కార్యదర్శి 50,000 లంచం తీసుకుని ఏసిబి అధికారులను చూసి కారుతో పరారైన ఘటన శంషాబాద్‌లో చోటుచేసుకుంది.రంగారెడ్డి జిల్లా కొత్తూరు మండలం ఇనుముల నర్వ గ్రామపంచాయతీ పరిధిలో ఓ ఇంటి నిర్మాణానికి అనుమతి లేదంటూ నోటీసు జారీ చేసిన పంచాయతీ కార్యదర్శి సురేందర్ నిర్మాణాన్ని కూల్చి వేయకుండా ఉండాలంటే లక్ష రూపాయలు లంచం ఇవ్వాలని పంచాయతీ కార్యదర్శి డిమాండ్ చేశారు. దీనితో నిర్మాణదారుడు అన్ని డబ్బులు ఇవ్వలేనని 50,000 ఇస్తానని ఒప్పందం కుదుర్చుకొని శుక్రవారం రాత్రి రంగారెడ్డి జిల్లా శంషాబాద్ లోని ఇండియానా హోటల్ వద్ద కలుద్దామని చెప్పడంతో గ్రామపంచాయతీ కార్యదర్శి సురేందర్ తన మహేంద్ర (%+ 07 ఙ% 2555) కారులో వచ్చాడు అప్పటికే అక్కడ నిర్మాణదారుడు 50,000 లంచం ఇవ్వడానికి నిలబడి ఉన్నాడు. కారు రావడంతో వెంబడి కారులో ఎక్కి లంచం ఇచ్చి కారు దిగుతుండగా ఏసీబీ అధికారులు ఉన్నారని గమనించిన పంచాయతీ కార్యదర్శి సురేందర్ కారుతో సహా పరారయ్యాడు. దీనితో ఏసీబీ అధికారులు కారును వెంబడించిన దొరకకపోవడంతో శనివారం కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.ప్రభుత్వ ఉద్యోగులు ఎవరైనా లంచం అడిగితే ఏసీబీ టోల్ ఫ్రీ నెంబర్ 1064 లేదా 9440446106 వాట్సప్ నెంబర్ కు సమాచారం ఇస్తే ఫిర్యాదు చేయాలన్నారు. ఫిర్యాదు చేసిన వారి పేరును గోప్యంగా ఉంచడం జరుగుతుందన్నారు.